కత్తిరించడం వల్ల
పూల మొక్క
మరింత బలంగా
ఎదిగినట్టు
విమర్శల
వల్ల మనలో
నూతన శక్తి
బయటికొస్తుంది.
ప్రతి విమర్శ నుంచీ
ఏదో ఒక విషయం
నేర్చుకోవాల్సిందే.


# DD9 వార

తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 226 | హైదరాబాద్, ఏప్రిల్, సోమవారం 06, 2026 | పేజీలు : 07 | వెల : 3.00


## అన్నదాతకు అంతులేని ఆవేదన.. అకాల వర్షంతో అపార నష్టం



06

## హైకోర్టు నూతన సముదాయానికి శంకుస్థాపన

**హాజరైన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**బద్వేలు ప్రాంతంలో అత్యాధునికంగా నిర్మాణాలు**

**పాతహైకోర్టుకు చారిత్రక ప్రాధాన్యం ఉంది కానీ అవసరాలకు సరిపోవడం లేదు: అపరేశ్ కుమార్ సింగ్**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పరిధిలో న్యాయవ్యవస్థ అభివృద్ధికి దారితీసే కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. బుద్వేలు ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న తెలంగాణ హైకోర్టు నూతన సముదాయానికి అనుబంధంగా చేపడుతున్న జోన్-2 భవన నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం రాష్ట్ర న్యాయ చరిత్రలో మరో మైలురాయిగా నిలిచింది.
ఈ వేడుకకు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సుప్రీం కోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు, ఉన్నతాధికారులు హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. న్యాయవ్యవస్థకు అవసరమైన ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషించనుందని సభలో పలువురు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం బుద్వేలు ప్రాంతంలో ...మిగతా 2లో




# ఆ ఐదు ఊర్లు మాకివ్వండి

కేంద్రమంత్రి అమిత్ షాకు తుమ్మల లేఖ
వాటికి తెలంగాణతో ప్రత్యేక అనుబంధం ఉందని వెల్లడి
గిరిజనుల పరిస్థితి అర్థం చేసుకోవాలని విజ్ఞాపన
పరిపాలపరంగా మేలు జరుగుతుందని వెల్లడి
విభజన వల్ల ఆ ఐదు ఊర్లు నష్టపోయాయని వివరణ
భద్రాచలం పట్టణానికి సమీపంలో ఉన్నా ఇబ్బందులున్నాయని వెల్లడి



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాయడం రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. భద్రాచలం పరిసర ప్రాంతాల్లో ఉన్న ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేయాలని ఆయన చేసిన విజ్ఞప్తి, గిరిజనుల సమస్యల పరిష్కారానికి కీలకంగా మారే అవకాశాలు ఉన్నాయని ...మిగతా 2లో

## రైల్వే భూ సేకరణలో అక్రమార్కులు..!

మనోహరాబాద్‌కొత్తపల్లి రైల్వే లైన్ భూసేకరణ వేగవంతం
భూసేకరణ ప్రక్రియలో అక్రమాల ఆరోపణలు
ఇప్పటికే ముంపు గ్రామాల పరిహారం పొందిన వ్యక్తులు
R&R కాలనీ పట్టాలు చూపించి రెండోసారి పరిహారం పొందేందుకు ప్రయత్నం
అక్రమాలపై కఠిన చర్యలు అవసరం
నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలి



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
మనోహరాబాద్‌కొత్తపల్లి రైల్వే లైన్ భూసేకరణ ప్రక్రియ వేగవంతమైన తరుణంలో ఇదే అదునుగా భావిస్తున్న కొందరు పెద్ద ఎత్తున అక్రమాలకు తెర తీస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వేములవాడ అర్బన్ మండల పరిధిలోని ...మిగతా 2లో

# అందుకు సిద్ధమా?

## భట్టి విక్రమార్కకు కవిత చాలెంజ్

**సింగరేణిని కాపాడేందుకు మరో ఉద్యమానికి సిద్ధం**
**ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శ**
**"ప్రభుత్వ అవినీతిపై విచారణకు సిద్ధమా?" అంటూ సవాల్**
**ప్రజల కోసం సహజ వనరుల వినియోగం అవసరం**
**ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరిక**
**బంజారాహిల్స్‌లో జాగృతి కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం**





**హైదరాబాద్, (డిడి9 వార్త):**
సింగరేణిని కాపాడుకునేందుకు మరో ఉద్యమానికి సిద్ధమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. డిపెండెంట్ కార్మికుల నియామకాలపై విజిలెన్స్, ఏసీబీ విచారణ చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అనడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. కార్మికుల నియామకాలపై కాదు మీ ప్రభుత్వ అవినీతిపై విచారణకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ఇవాళ బంజారాహిల్స్ లోని జాగృతి కార్యాలయంలో సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏ దేశంలోనైనా, ఏ రాష్ట్రం లోనైనా సహజ వనరులను అక్కడి ప్రజలకు ఉపయోగపడే విధంగా వాడేందుకు ప్రయత్నం చేస్తారు. ప్రకృతి మనకు బొగ్గు వరంగా ఇచ్చింది. దీన్ని ప్రజలకు మేలు చేసే విధంగా వాడేలా ప్రభుత్వం ఉండాలి. కానీ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఉండేవో...ఇప్పుడు అలాగే పరిస్థితులు ఉన్నాయని ఆరోపించారు.

**వాళ్ల మీద కాంగ్రెస్ కన్ను:**
అప్పుడు మన తెలంగాణ వాళ్లు దుబాయి, బొంబాయి, బొగ్గు బాయి అంటూ వెళ్లేవారు. మనకు తినటానికి తిండి లేని సమయంలో కార్మికులకు తిండి పెట్టిన సింగరేణిని మనం సిరులవేణి అని తలుచుకుంటాం. కానీ ఇప్పుడున్న ప్రభుత్వానికి సింగరేణితో ఎలాంటి భావోద్వేగం లేదు. అందుకే కార్మికుల సమస్యలు వారికి తెలియటం లేదన్నారు. సింగరేణిలో నుంచి బొగ్గు తీసేందుకు కార్మికులు ప్రాణాలను ఫణంగా పెడుతున్నారని అక్కడి గాలి పీల్చుకుంటే ఊపిరితిత్తుల్లోకి వెళ్లి బ్లాక్ అవుతుంది. కాళ్లు వంకర అయ్యే పరిస్థితి ఉంటుంది. కాలే కడుపుతో పోయి కాలే బొగ్గు తీసుకొచ్చే వాళ్లు మన కార్మికులు. కానీ ఈ విషయం ఏమాత్రం తెలియని ప్రభుత్వం ఇప్పుడు అధికారంలో ఉండటంతో వారికి మన కష్టాలు తెలియటం లేదన్నారు. తెలంగాణ సాధించుకున్న ...మిగతా 2లో

## బీఆర్‌ఎస్‌లో చేరే ప్రసక్తే లేదు

**ఏ తప్పు చేయకపోయినా మెడబట్టి బయటకు గెంటేశారు**
**పార్టీలు మారడం అంటే దుస్తులు మార్చినంత తేలికకాదు**
**రాజకీయాల్లో నైతిక విలువలు, వ్యక్తిగత గౌరవం ముఖ్యం**
**ప్రజా సమస్యల పరిష్కారానికే నా పోరాటం**
**పార్టీ మార్పుపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ క్లారిటీ**



03

## బాసరలో 'సరస్వతీ యూనివర్సిటీ'పై మళ్లీ ఆశలు



03

**నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన**
**పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**
**బాసర సరస్వతీదేవి ఆలయం పునర్నిర్మాణ పనులు**
**ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి భూమి పూజ**
**పర్యటనలో ట్రిపుల్ ఐటీ ప్రకటనపై ఆశలు**
**బాసర యూనివర్సిటీపై కీలక నిర్ణయం ఎదురు చూపు**
**దశాబ్దాల కల సాకారం అయ్యే అవకాశం**

## మంత్రి అజారుద్దీన్ సీటు ఉంటుందా? ఊడుతుందా?

**మంత్రి అజారుద్దీన్ పదవిపై అనిశ్చితి**
**చట్టసభ సభ్యుడు కాకుండానే మంత్రి పదవి స్వీకరణ**
**6 నెలల్లోగా చట్టసభలో సభ్యత్వం పొందాలి**
**ఎమ్మెల్సీగా ఎన్నిక కావాల్సిన అవసరం**
**లేకపోతే మంత్రి పదవి కోల్పోయే అవకాశం**
**రాష్ట్రంలో రాజకీయ చర్చకు దారితీసిన అంశం**
**గడువు దాటితే పదవి కోల్పోవడం ఖాయం**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
మంత్రి అజారుద్దీన్ పదవికి చిక్కులు వచ్చేలా కనిపిస్తున్నాయి. ఆయన మంత్రిగా కొనసాగాలంటే ఈ నెల 30లోగా ఎమ్మెల్సీగా ...మిగతా 2లో



## హైకోర్టు నూతన సముదాయానికి శంకుస్థాపన

**మొదటిపేజీ తరువాయి**

అత్యాధునిక సదుపాయాలతో హైకోర్టు నూతన భవనం నిర్మాణ పనులు వేగంగా కొనసాగనున్నాయి. ఈ ప్రాజెక్టు తొలి దశలో కోర్టు భవనాల నిర్మాణం జరుగుతుండగా, రెండో దశలో భాగంగా న్యాయమూర్తుల నివాస క్వార్టర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో జోన్-2 నిర్మాణానికి సీజేఐ శంకుస్థాపన చేయడం ప్రాజెక్టుకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది.

ఈ సందర్భంగా నిర్వహించిన సభలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు నిర్ణయాన్ని ప్రశంసించారు. "తెలంగాణలో హైకోర్టు నూతన సముదాయం నిర్మాణం అద్భుతంగా సాగుతోంది. ఇది కేవలం భవనం నిర్మాణం మాత్రమే కాదు.. న్యాయవ్యవస్థ భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ప్రణాళికాత్మక నిర్ణయం" అని పేర్కొన్నారు.

కోర్టు అంటే కేవలం గదులు, గోడలు మాత్రమే కాదని, దాని వెనుక విస్తృతమైన వ్యవస్థ ఉంటుందని ఆయన వివరించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది, కేసులు, ప్రజల రాకపోకలు—ఈ సమగ్ర వ్యవస్థ సమర్థవంతంగా నడవాలంటే తగిన మౌలిక వసతులు అవసరమని ఆయన చెప్పారు. ఆధునిక సాంకేతికత, డిజిటల్ సదుపాయాలు, సౌకర్యవంతమైన వాతావరణం—all ఇవి కలిసినప్పుడే న్యాయవ్యవస్థ సజావుగా సాగుతుందని పేర్కొన్నారు.

పాత హైకోర్టు భవనం చారిత్రాత్మక ప్రాముఖ్యత కలిగి ఉన్నప్పటికీ, ప్రస్తుత అవసరాలకు సరిపోవడం లేదని జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, విస్తృత స్థలంలో కూడిన ఆధునిక సముదాయం అవసరం ఏర్పడిందని ఆయన అన్నారు. "వచ్చే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన హైకోర్టు నిర్మాణ ప్రణాళికను రూపొందించడం విశేషం" అని ప్రశంసించారు.

ఈ ప్రాజెక్టులో భాగంగా న్యాయమూర్తుల కోసం నిర్మించే క్వార్టర్లు కూడా అత్యాధునిక సదుపాయాలతో ఉండనున్నాయి. భద్రత, సౌకర్యం, సాంకేతిక వసతులు—all అంశాలను దృష్టిలో పెట్టుకుని ఈ నివాస సముదాయాన్ని రూపొందిస్తున్నారు. న్యాయమూర్తులకు సమీపంలోనే నివాస సదుపాయం కల్పించడం ద్వారా వారి పనితీరు మరింత సమర్థవంతంగా ఉండేలా చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణను అన్ని రంగాల్లో ముందంజలో నిలపాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. న్యాయవ్యవస్థ బలోపేతం కోసం అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. హైకోర్టు నూతన సముదాయం నిర్మాణం రాష్ట్రానికి గౌరవాన్ని తీసుకువస్తుందని పేర్కొన్నారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు పూర్తయితే న్యాయవ్యవస్థ పనితీరు మరింత వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డారు. కేసుల పరిష్కారంలో వేగం పెరగడంతో పాటు, ప్రజలకు న్యాయం త్వరగా అందే అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు.

నిపుణుల అభిప్రాయం ప్రకారం, బుద్వేలు హైకోర్టు సముదాయం నిర్మాణం పూర్తయితే ఇది దేశంలోనే అత్యాధునిక న్యాయసంస్థలలో ఒకటిగా నిలుస్తుంది. విస్తారమైన స్థలం, ఆధునిక సాంకేతిక వసతులు, సమగ్ర ప్రణాళిక—all ఇవి కలిపి ఈ ప్రాజెక్టును ప్రత్యేకంగా నిలబెడతాయి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ ప్రణాళిక రాష్ట్ర న్యాయవ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు.

మొత్తంగా, జోన్-2 భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ద్వారా తెలంగాణ న్యాయవ్యవస్థ అభివృద్ధిలో కొత్త దిశ నిర్దేశం అయ్యింది. కేంద్రం, రాష్ట్రం, న్యాయవ్యవస్థ—all కలిసి ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తుండటం విశేషం. ఈ నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన న్యాయసేవలు అందుబాటులోకి రానున్నాయి.

## రైల్వే భూ సేకరణలో అక్రమార్కులు..!

అనుపురం ఆర్ అండ్ ఆర్ కాలనీ, మున్సిపల్ పరిధిలోని నాంపల్లి శివారులో పెద్ద ఎత్తున అక్రమాలకు ఆజ్యం పోస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ముంపు గ్రామాల పరిహారం పొందినప్పటికి, మరోసారి రైల్వే లైన్ లో పరిహారం పొందే క్రమంలో ప్రయివేటు భూములలో ఏర్పాటు చేసిన ప్లాట్లకు, ఇండ్లకు, రేకుల షెడ్లకు ఆర్ అండ్ ఆర్ కాలనీ పట్టా చూపి 'డబుల్' లబ్ధి పొందేందుకు అడ్డదారులు తొక్కుతున్నట్లు తెలుస్తోంది.

**డబుల్ పరిహారానికి అడ్డదారులు**

వాస్తవానికి గత కొద్దికాలంగా నెమ్మదిగా సాగిన రైల్వే భూసేకరణ పనులు రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో 107 ఎకరాల భూసేకరణకు స్థానిక రెవెన్యూ అధికారులు బాధితులతో మాట్లాడి ప్రభుత్వం నిర్దేశించిన మార్కెట్ విలువ ప్రకారం పరిహారం ఇప్పించే ప్రక్రియలో నిమగ్నమయ్యారు. అయితే ఇదే అదునుగా భావించిన కొందరు మిడ్ మానేరు ముంపు గ్రామాలకు చెందిన నిర్వాసితులు ప్రయివేటు ప్లాట్లను ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్లాట్లుగా చూపిస్తూ డబుల్ పరిహారం పొందేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రణాళికలు రచించినట్లు, దీనికి గాను మిడ్ మానేరు ముంపు గ్రామాలకు ఎలాంటి సంబంధం లేని భూములను ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన భూములుగా చూపిస్తూ, నకిలీ పట్టాలు రూపొందించినట్టు, ఈ క్రమంలో గతంలో 15 ప్లాట్లు అధికారికంగా ఆర్ అండ్ ఆర్ కాలనీవిగా గుర్తించగా ప్రస్తుతం వీటి సంఖ్య సుమారు 30వరకూ చేరినట్లు సమాచారం.

**అధికారుల అండతో..**

అయితే భూసేకరణ పక్కాగా చేసి ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాల్సిన అధికారులే 'కంచే చేను మేసింది' అన్నచందంగా అక్రమార్కులకు అండగా నిలుస్తూ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్టు ఆర్అండ్ ఆర్ కాలనీల్లో వినికిడి. ప్రయివేటు పట్టాలను సైతం ఆర్ అండ్ ఆర్ కాలనీ పట్టాలుగా నిర్ధారిస్తూ, డబుల్ పరిహారం ఇప్పించే ప్రక్రియలో అక్రమార్కుల ఆగడాలకు జై కొడుతున్నట్లు, వారు అందించే మామూళ్లకు ఆశ పడుతూ ప్రభుత్వానికి మచ్చ తెచ్చేలా వ్యవహరిస్తున్నట్లు ముంపు గ్రామాల్లో ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

**రాజకీయ నాయకుల మధ్యవర్తిత్వం..**

గత కొంతకాలంగా కొనసాగుతున్న రైల్వే లైన్ భూ సేకరణలో పెద్ద ఎత్తున జరుగుతున్న అవినీతి అక్రమాలలో అధికారులతో పాటు రాజకీయ నాయకుల పాత్ర సైతం ఊహించని రీతిలో ఉన్నట్లు ఆర్ అండ్ కాలనీవాసులు చర్చించుకుంటున్నారు. ఈ అవినీతి ప్రక్రియను సాఫీగా సాగించే క్రమంలో అటు అక్రమార్కులకు, ఇటు అధికారులకు మధ్య స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు మధ్యవర్తులుగా ఉంటూ అక్రమార్కులకు డబుల్ ప్యాకేజీ ఇప్పించే ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు ముంపు గ్రామాల ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు. దీనికి గాను ఇప్పటికే కొందరు రాజకీయ నాయకులు అక్రమార్కుల నుంచి అడ్వాన్స్ రూపంలో సుమారు రూ.3లక్షలు తీసుకున్నట్లు, పని మొత్తం పూర్తయి పరిహారం అందిన వెంటనే మరో రూ.2లక్షలు ఇచ్చేలా లబ్ధిదారులతో డీల్ కుదుర్చుకున్నట్లు అనుపురం, నాంపల్లి పరిసర ప్రాంతాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

**ఆర్ అండ్ ఆర్ కాలనీవాసుల ఆందోళన**

ఇప్పటికే సర్వం కోల్పోయిన తమను మళ్లీ ముంచేందుకు అక్రమార్కులు సిద్ధమవుతున్నారని, ముంపు గ్రామాల పేరుతో అక్రమంగా పట్టాలు సృష్టించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమాలపై జిల్లా కలెక్టర్ స్పందించి పట్టాలపై పూర్తి విచారణ జరిపి, రైల్వే లైన్లో కోల్పోతున్న భూమికి సంబంధించిన పూర్తి వివరాలు విడుదల చేయాలని, అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని, వారికి సహకరిస్తున్న అధికారులతో పాటు రాజకీయ నాయకులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అందుకు సిద్ధమా?

**మొదటిపేజీ తరువాయి**

తర్వాత మనం కొంతమందికి డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చుకున్నాం. ఉమ్మడి రాష్ట్రంలో ఎంతో నష్టపోయాం. అందుకే కొన్ని సడలింపులు ఇచ్చుకొని 20 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చుకున్నాం. దీంతో ఒక 20 వేల మంది భద్రతతో బతుకుతున్నారు. ఇప్పుడు వాళ్ల మీద ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కన్ను పడిందని ఆరోపోంచారు.

**ఏ నాయకుడు బాగుపడలేదు:**

ఈ ఉద్యోగాలు ఎలా ఇచ్చారన్న దానిపై ఎంక్వైయిరీ వేస్తారంట? వాళ్లకు ఉద్యోగాలు ఎందుకు ఇచ్చామన్న కారణం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలుసుకోవటం లేదు. ఆనాటి గవర్నమెంట్ పాలసీ అది. దానిపై ఎలా ఎంక్వైరీ చేస్తారు? సింగరేణి తో పెట్టుకున్న ఏ నాయకుడు కూడా బాగుపడలేదని సింగరేణి కార్మికులతో పెట్టుకోవద్దని భట్టిని నేను హెచ్చరిస్తున్నానన్నారు. ఓబీ కాంట్రాక్టులు, డీజిల్ కుంభకోణాలు, కరెప్ట్ నాయకులు, అధికారుల మీద ముందు ఎంక్వైయిరీ వేయండి. కష్టపడి చెమటోడ్చే కార్మికుల మీద ఎంక్వైయిరీ లు వేయటం ఏంటీ? సింగరేణి బొగ్గు మింగి అవినీతికి పాల్పడిన వాళ్ల మీద విచారణ జరపాలన్నారు. భట్టి మీద నాకు కొంచెం గౌరవం ఉండేది. కానీ సింగరేణి కార్మికుల మీద మొన్న అసెంబ్లీలో ఆయన మాట్లాడిన మాటలు విన్నాక చాలా బాధ అనిపించిందన్నారు.

**ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదు:**

కార్మికుల గురించి భట్టి మాట్లాడిన అంశాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని కార్మికుల మీద ఎంక్వైయిరీ వేస్తామంటే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదని హెచ్చరించారు. డీజిల్ కుంభకోణం ద్వారా 250 కోట్లు, నిబంధనల ఉల్లంఘన కారణంగా 74 కోట్లు, లీకేజీ ల కారణంగా 24 కోట్లు, అదనపు వసూళ్లు చేయలేక 1078 కోట్లు సంస్థకు నష్టం చేశారని ఆరోపించారు. ఈ విషయాన్ని కాగ్ చెబుతోందని దీని మీద ముందు ఎంక్వైయిరీ వేయాలన్నారు. మీ చేతగానితనంతో సింగరేణికి నష్టం చేస్తున్నారని ఆరోపించారు.

**కిషన్ రెడ్డి వెళ్లి మాట్లాడగానే మారుతుంది:**

కిషన్ రెడ్డి వెళ్లి మాట్లాడగానే సంస్థలో బొగ్గు ప్రొడక్షన్ మారుతుంది. చెమట చిందించి లాభాలు తెస్తున్న కార్మికులకు లాభాల్లో వాటా ఇస్తే అభ్యంతరం ఏంటీ? స్వయంప్రతిపత్తి కలిగిన సింగరేణికి...ప్రభుత్వం పెట్టే రూల్స్ అప్లయ్ కావు. బొగ్గు, కరెంట్ బకాయిలు కలిపి సింగరేణికి ఈ ప్రభుత్వం 47 వేల కోట్లు చెల్లించాల్సి ఉంది. వాటిని చెల్లించకపోవటంతో కార్మికుల సేఫ్టీకి, వారి జీతాలకు కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజస్థాన్ తో సోలార్ ఒప్పందం, అదే విధంగా చిన్న కంపెనీతో లిథియం రిఫైనరీ అంటూ ఒప్పందం కుదుర్చుకున్నారు. సింగరేణిలో జరుగుతున్న కుంభకోణాలు యువ కార్మికులకు కూడా తెలియాలి. లిథియం రిఫైనరీ కోసం అల్ట్ మిన్ అనే చిన్న సంస్థతో సింగరేణి 2250 కోట్ల ఒప్పందం చేసుకుంది. ఈ సంస్థను 2023 లో ఏర్పాటు చేశారు. ఆ సంస్థ మొత్తం ఆదాయం రూ. 27 లక్షలు మాత్రమే. అలాంటి చిన్న కంపెనీతో సింగరేణి 2250 కోట్ల ఒప్పందం ఎలా చేసుకుంటుంది? అని నిలదీశారు.





**ఈ ఒప్పందాల విషయం చెప్పండి?**

సింగరేణి విషయంలో సిన్సియార్ ఉంటే ముందు ఈ ఒప్పందాల విషయం చెప్పండి? అల్ట్ మిన్ కంపెనీ విషయంలో బ్యాంక్ గ్యారంటీలు ఎవరివీ? సింగరేణి వాటా ఎంత? ఆ సంస్థను ఎందుకు పార్ట్ నర్‌గా చేశారు? ప్రపంచ వ్యాప్తంగా లిథియం రిఫైనరీలు పెట్టిన పెద్ద సంస్థలే నష్టాల్లో ఉన్నాయి. అలాంటి ఊరు, పేరు లేని సంస్థతో ఈ ఒప్పందం ఎందుకు చేసుకున్నారన్నారు. రాజస్థాన్‌తో 11 వేల కోట్ల ఒప్పందంలో సింగరేణి వాటా 72 వేల కోట్లు అంటున్నారు. ఒక మెగావాట్ ఉత్పత్తికి అయ్యే దాని కన్నా మూడు రెట్లు ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. అవుట్ రైట్‌గా ఈ ఒప్పందంలో అవినీతి జరిగింది. దీనిపై మేము లెటర్ రాస్తాం. ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్న వారి పేర్లు, అవినీతి బయట పెట్టాలన్నారు. మెడికల్ బోర్డును పాత పద్ధతిలో నిర్వహించాలని గతంలో మెడికల్ బోర్డు పెట్టి మళ్లీ నిర్వహించటం లేదన్నారు.

**జాగృతి మద్దతు**

విజిలెన్స్ కేసుల విచారణను పూర్తి చేయాలి. ఇన్ కం ట్యాక్స్ సింగరేణి కార్మికులు ఉద్యోగులకు ఉండొద్దు. దీనిపై నేను పార్లమెంట్ లో 2015 లోనే మాట్లాడాను. ఇన్ కం ట్యాక్స్ మినహాయింపులు ఇస్తే 12 వేల నుంచి 80 వేల వరకు ఉద్యోగులకు, కార్మికులకు మేలు జరుగుతుంది. ఇది లైఫ్ రిస్క్ సెక్టార్ కావటంతోనే ఇన్ కం ట్యాక్స్ మినహాయింపు అడుగుతున్నాం. వైద్య పరీక్షల్లో పాసైన 350 మంది అభ్యర్థులకు పోస్టులు ఇవ్వాలి. ఖాళీగా ఉన్న క్లర్క్ పోస్టులను నింపాలన్నారు. సంస్థకు ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని అలియాస్ పేర్ల విషయంలో గతంలో ఉన్న విధంగానే నిబంధనలు ఉండాలన్నారు. హెల్త్ విషయంలో నిమ్స్ రేట్లను కాకుండా కేంద్రానికి సంబంధించి సీజీహెచ్ఎస్ రేట్లు అప్లయ్ చేయాలని సింగరేణి విముక్తి కోసం అవసరమైతే మరో తెలంగాణ ఉద్యమం మాదిరి ఉద్యమం చేస్తామన్నారు. హెచ్ఎంఎస్ చేసే ఉద్యమానికి జాగృతి తరఫున పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు.

## మంత్రి అజారుద్దీన్ సీటు ఉంటుందా? ఊడుతుందా?

**మొదటిపేజీ తరువాయి**


నియమితులు కావాల్సిన అనివార్య పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. గతేడాది అక్టోబర్ 31న ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నిబంధనల ప్రకారం చట్టసభల్లో సభ్యుడు కాకుండా మంత్రి పదవి చేపడితే కచ్చితంగా ఆరు నెలల్లో ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. అజారుద్దీన్‌కు ఈ నెల 30తో ఆ గడువు ముగుస్తుండడంతో.. ఆయన ఎమ్మెల్సీ కాకపోతే మంత్రి పదవి కోల్పోక తప్పదని శాసనసభా నిపుణులు చెబుతున్నారు. దీంతో అజారుద్దీన్ మంత్రి పదవి వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

**అనేక చిక్కుముడులు**

ప్రస్తుతం అజారుద్దీన్ ఎమ్మెల్యే అయ్యే అవకాశం ఎలాగూ లేదు. ఇక ఎమ్మెల్సీ ఆప్షన్ చూస్తే కల్వకుంట్ల కవిత రాజీనామాతో నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానం ఖాళీగా ఉంది. కానీ జెడ్పీ ఎన్నికలు ఇంకా జరగనందున.. అక్కడ ఓటర్లు లేరు. జెడ్పీ ఎన్నికల తర్వాతే నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ సీటు భర్తీ కానున్నది. మరోవైపు గవర్నర్ కోటాలోని ముగ్గురు ఎమ్మెల్సీల పదవీ కాలం నవంబరులో ముగియనున్నది. ఆ మూడు ఖాళీల్లో ఒక స్థానానికి అజారుద్దీన్ పేరును మంత్రివర్గం సిఫార్సు చేయాల్సి ఉంటుంది. అయితే ఈనెల 30లోగా ఎమ్మెల్సీగా ఎన్నిక కాకుంటే ఆయన మంత్రిపదవికి రాజీనామా చేయక తప్పదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే రాజీనామా చేసిన తర్వాత మళ్లీ మే 1 నుంచి మంత్రి పదవిని చేపట్టినా కూడా.. మళ్లీ ఆరునెలల్లోగా.. అంటే అక్టోబర్ లోగా ఎమ్మెల్సీగా నియమితులు కావాల్సి ఉంటుంది.

**గవర్నర్ నిర్ణయమే కీలకం**

ప్రస్తుతం రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీ పదవులు గవర్నర్ కోటాలో ఖాళీగా ఉన్నాయి. వీటిపై గత బీఆర్ఎస్ నుంచి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాం వరకు వివాదాలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమిర్ అలీ ఖాన్ పేర్లను రాష్ట్ర మంత్రివర్గం సిఫార్సు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ హయాంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా సిఫార్సు చేయబడ్డ వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీంతో కోదండరాం, అమిర్ అలీ ఎమ్మెల్సీ పదవులను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఆ తర్వాత రాష్ట్ర మంత్రివర్గం అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ పేరును చేర్చి.. మళ్లీ కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫార్సు చేసింది. ఈ అంశం న్యాయస్థానంలో ఉండటంతో వారు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయలేదు. ఈ లోగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రావడంతో.. ఆ సమయంలో అజారుద్దీన్ ను మంత్రిగా నియమించారు. దీంతో ఆయన ఆరు నెలల్లోగా ఎమ్మెల్సీగా ఎన్నిక కావాల్సి అనివార్యత ఏర్పడింది. అయితే కోదండరాం, అజారుద్దీన్ ఎమ్మెల్సీల వ్యవహారంపై ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసినట్లు శాసనసభా నిపుణులు చెబుతున్నారు. తెలంగాణలో ఎమ్మెల్సీలను ఎంపిక చేసేందుకు తమ ఉత్తర్వులు అడ్డంకి కావని చెప్పినట్లు పేర్కొంటున్నారు. ఇప్పటికే కోదండరాం, అజారుద్దీన్ ల ఫైల్ గవర్నర్ దగ్గర పెండింగ్ ఉన్నదని, దానికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఇద్దరు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారానికి లైన్ క్లియర్ అవుతుందని అధికార వర్గాలు చెప్తున్నాయి. ఆ విధంగా కాకపోతే మరోసారి మంత్రివర్గం అజారుద్దీన్ పేరును గవర్నర్ కోటాలో సిఫార్సు చేయాల్సి ఉంటుందని చెప్తున్నారు. అయితే గవర్నర్ కోటా ఎంపికకు రాష్ట్ర కేబినెట్ మళ్లీ తీర్మానాన్ని చేస్తుందా? లేక గతంలో కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఎంపిక చేస్తూ చేసిన తీర్మానాన్ని ఆమోదించమని గవర్నర్ ను ప్రభుత్వం కోరుతుందా? అనే అంశం ఇప్పుడు కీలకంగా ఉంది. ఈ నెల 30 లోపు రాష్ట్ర ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని తేలిస్తే.. అజారుద్దీన్ మంత్రిగా కొనసాగేందుకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఈ వ్యవహారంలో గవర్నర్ నిర్ణయమే అత్యంత కీలకంగా మారింది. మొత్తానికి అజారుద్దీన్ మంత్రి పదవి వ్యవహారం ఈ నెలలోనే తేల్చాల్సిన పరిస్థితులు నెలకొనడంతో రాజకీయంగా ఈ అంశం ఉత్కంఠకు గురి చేస్తున్నది.



## ఆ ఐదు ఊర్లు మాకివ్వండి

**మొదటిపేజీ తరువాయి**

విశ్లేషకులు భావిస్తున్నారు.

భద్రాచలం దేవస్థానం, గోదావరి పరివాహక ప్రాంతం, అటవీ ప్రాంతాల కలయికగా ఉన్న ఈ ప్రాంతం భౌగోళికంగా తెలంగాణతో ముడిపడి ఉన్నప్పటికీ, పరిపాలనా పరంగా విభజన కారణంగా కొన్ని గ్రామాలు ఇతర రాష్ట్ర పరిధిలోకి వెళ్లాయి. ఈ నేపథ్యంలో ఆ గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని మంత్రి తన లేఖలో ప్రస్తావించారు. ముఖ్యంగా గిరిజనుల జీవన విధానం, వారి సామాజిక, ఆర్థిక అవసరాలు తెలంగాణతో అనుసంధానమై ఉండటంతో, పరిపాలనా విభజన వల్ల వారికి సేవలు అందడంలో అంతరాయం ఏర్పడుతోందని వివరించారు.

తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్న ఐదు గ్రామాలు భద్రాచలం పట్టణానికి సమీపంలో ఉండి, దైనందిన జీవన కార్యకలాపాల కోసం అక్కడికే ఆధారపడుతున్నాయి. వైద్య సేవలు, విద్య, మార్కెట్ సదుపాయాలు, ప్రభుత్వ కార్యాలయాల వినియోగం—all ఈ గ్రామాల ప్రజలు భద్రాచలం మీదే ఆధారపడుతున్న పరిస్థితి ఉంది. అయితే పరిపాలనా పరంగా ఇతర రాష్ట్రానికి చెందిన గ్రామాలుగా ఉండటం వల్ల, ఈ సేవలు పొందడంలో సాంకేతిక, పరిపాలనా అడ్డంకులు ఎదురవుతున్నాయని ఆయన లేఖలో పేర్కొన్నారు.


గిరిజనుల సమస్యలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, అడవుల్లో నివసించే ఈ వర్గాల ప్రజలకు భూమి హక్కులు, అటవీ హక్కులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలు కీలకమని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న పరిపాలనా వ్యవస్థలో ఈ పథకాలు సమర్థంగా అమలు కావడం లేదని, తెలంగాణలో విలీనం జరిగితేనే వాటి అమలు వేగవంతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. గిరిజనులకు సమగ్ర అభివృద్ధి సాధ్యమవ్వాలంటే పరిపాలనా సమీకరణ అవసరమని స్పష్టం చేశారు.


ఇంకా, ఈ గ్రామాల విలీనంతో భద్రాచలం ప్రాంతంలో పాలనా సౌలభ్యం పెరుగుతుందని కూడా మంత్రి అభిప్రాయపడ్డారు. ఒకే జిల్లాలో, ఒకే పరిపాలనా వ్యవస్థలో ఉండడం వల్ల అధికార యంత్రాంగం సమర్థంగా పని చేయగలదని, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతాయని ఆయన వివరించారు. ప్రస్తుతం రెండు రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరమయ్యే పరిస్థితులు ఉండటం వల్ల పనులు ఆలస్యం అవుతున్నాయని కూడా ఆయన గుర్తు చేశారు.

ఈ నేపథ్యంలో, ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ అంశంపై విలీనం బిల్లును ప్రవేశపెట్టేలా చూడాలని తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. త్వరితగతిన చర్యలు తీసుకుని, గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశం రాజకీయంగా మాత్రమే కాకుండా సామాజికంగా కూడా ప్రాధాన్యం కలిగినదని ఆయన లేఖలో ప్రస్తావించారు.

తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత భద్రాచలం ప్రాంతానికి సంబంధించిన ఈ సమస్య తరచూ వెలుగులోకి వస్తూనే ఉంది. అప్పట్లో తీసుకున్న పరిపాలనా నిర్ణయాల వల్ల కొన్ని గ్రామాలు రాష్ట్ర సరిహద్దుల మార్పులో ఇతర రాష్ట్రానికి వెళ్లినప్పటికీ, వాటి భౌగోళిక, సాంస్కృతిక, ఆర్థిక సంబంధాలు మాత్రం తెలంగాణతోనే కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో విలీనం డిమాండ్‌కు స్థానిక ప్రజలు కూడా మద్దతు తెలుపుతున్నారు. స్థానిక నాయకులు, గిరిజన సంఘాలు కూడా ఈ అంశంపై పలుమార్లు తమ అభిప్రాయాన్ని వెల్లడించాయి. వారు చెప్పిన ప్రకారం, పరిపాలనా పరమైన విభజన వల్ల అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం, సంక్షేమ పథకాల అమలు మందగించడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో విలీనం జరిగితేనే తమ సమస్యలకు పూర్తి స్థాయి పరిష్కారం లభిస్తుందని వారు భావిస్తున్నారు.

ఇక రాజకీయంగా కూడా ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకునే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ విజ్ఞప్తిపై ఎలా స్పందిస్తుందో చూడాలి. పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందడం అనేది సాంకేతికంగా కొంత సమయం పట్టే ప్రక్రియ అయినప్పటికీ, రాజకీయ చిత్తశుద్ధి ఉంటే త్వరితగతిన సాధ్యమవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి, భద్రాచలం పరిసర గ్రామాల విలీనం అంశం కేవలం సరిహద్దుల మార్పు మాత్రమే కాకుండా, గిరిజనుల జీవనోపాధి, అభివృద్ధి, సంక్షేమంతో ముడిపడి ఉన్న కీలక సమస్యగా మారింది. కేంద్రం సానుకూలంగా స్పందించి, తగిన నిర్ణయం తీసుకుంటే ఆ ప్రాంత ప్రజలకు ఉపశమనం కలిగే అవకాశం ఉంది.






# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు.

- సోమవారం ఉదయం 9 నుండి సభ పూర్తయింతవరకు ఉండనున్న ట్రాఫిక్ ఆంక్షలు
- ఇచ్చోడా నుండి పిప్పిరి గ్రామం వరకు సభకు పోయేవారికి "వన్ వే" అమలు.
- నిర్మల్ నుండి వచ్చే వాహనాలు జాతీయ రహదారిపై బోథ్ ఎక్స్ రోడ్, పోచ్చరా ఎక్స్ రోడ్, సోనాల, బజార్హత్నూర్, మీదుగా పిప్పిరి సభాస్థలికి చేరాలి.
- సభాస్థలికి వచ్చే ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఇచ్చోడ బస్టాండ్ మీదుగా దిగ్నూర్, గంగాపూర్, లక్ష్మి నాయక్ తండ, పిప్రీ సభాస్థలికి చేరాలి.
- అడేగాం, పిప్పిరి, గిర్నూర్ గ్రామాల ప్రజలు తమ పశువులను రోడ్లపై రాకుండా పర్యవేక్షించాలి.
- సభకు వచ్చే వాహనాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పార్కింగ్ స్థలాలలోని పార్కింగ్ చేయాలి, రోడ్లపై పార్కింగ్ చేయరాదు.
- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.



**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో (డిడి 9 వార్త న్యూస్ )**

సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో నిర్వహించనున్న సభను దృష్టిలో ఉంచుకొని, సోమవారం ఉదయం 9 గంటల నుండి సభ పూర్తయ్యే వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. ప్రజలు, వాహనదారులు పోలీసుల సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు. సభకు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ఇచ్చోడ నుండి పిప్పిరి వరకు “వన్ వే” విధానం అమలు చేయబడుతుంది. అడేగం, పిప్పిరి, గిర్నూర్ గ్రామ ప్రజలు ఆదిలాబాద్ నిర్మల్ వైపు వెళ్లాలంట బజార్హత్నూర్,బోథ్ మీదుగా వెళ్లాలని సూచించారు.నిర్మల్ వైపు నుండి వచ్చే వాహనాలు జాతీయ రహదారి మీదుగా బోథ్ ఎక్స్ రోడ్, పోచ్చరా ఎక్స్ రోడ్, సోనాల, బజార్హత్నూర్ మార్గం ద్వారా పిప్పిరి సభాస్థలికి చేరుకోవాలని సూచించారు.అదేవిధంగా మీటింగ్ సమావేశానికి వచ్చే ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఇచ్చోడ బస్టాండ్ నుండి దిగ్నూర్, గంగాపూర్, లక్ష్మి నాయక్ తండ మార్గం ద్వారా పార్కింగ్ ప్రదేశానికి చేరుకొని సభాస్థలికి వెళ్లాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ పిప్పిరి, అడేగాం, గిర్నూర్ గ్రామాల లో వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేయకుండా, సభాస్థలి వద్ద కేటాయించిన పార్కింగ్ స్థలాల్లో మాత్రమే నిలపాలని స్పష్టం చేశారు. అడేగాం, పిప్పిరి, గిర్నూర్ గ్రామాల ప్రజలు తమ పశువులను రోడ్లపైకి రానీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వీలైనంతవరకు ఉదయం ఎనిమిది గంటల లోపు వ్యవసాయ పనులు పూర్తిచేసుకుని పశువులను తరలించాలని తెలిపారు. ఉదయం ట్రాఫిక్ ఆంక్షలు మొదలు నుండి సభ పూర్తి అయి వాహనాలు తిరిగి వెళ్లే వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌకర్యం దృష్ట్యా తీసుకున్న ఈ చర్యలకు అందరూ సహకరించాలని, ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులకు తోడ్పాటు అందించాలని ఆదిలాబాద్ డిఎస్పీ కోరారు.

## బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ ఏప్రిల్ 05(డి డి 9వార్త ):-**

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ,జయంతి సందర్భంగా బోథ్ మండల కేంద్రంలోని బోథ్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు భారత తొలి దళిత ఉప ప్రధాని సమతావాది డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలు జరపడం జరిగింది. స్థానిక విద్యాలయాల్లోని అసమానతలను మొదలుకొని యూనివర్సిటీ లవరకు. స్థానిక రాజకీయాలను మొదలుకొని ఢిల్లీ ని శాసించే రాజకీయ అసమానతల వరకు అడుగడుగునా ప్రశ్నిస్తూ పరిష్కరిస్తూ రాబోయే తరాలకు దిశానిర్దేశం చేసిన దార్శనికుడని ఆయన చేసిన సేవలను గుర్తుచేస్తూ భావి తరాల స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కంది ప్రవీణ్, సంఘం నాయకులు జెల్ల నారాయణ , జెల్ల ఆనంద్ కుర్మే మహేందర్ ,ఎలుక రాజు, బిక్క గంగయ్య, కలిగేటి లక్ష్మణ్, చాట్ల ఉమేష్,పసుల చంటి,లింగంపెల్లి సంతోష్,ఎర్రోళ్ల సతీష్,,మర్రి భూమన్న తదితరులు పాల్గొన్నారు.



# బాసరలో ‘సరస్వతీ యూనివర్సిటీ’పై మళ్లీ ఆశలు

- నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- బాసర సరస్వతీదేవి ఆలయం పునర్నిర్మాణ పనులు
- ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి భూమి పూజ
- పర్యటనలో ట్రిపుల్ ఐటీ ప్రకటనపై ఆశలు
- బాసర యూనివర్సిటీపై కీలక నిర్ణయం ఎదురు చూపు
- దశాబ్దాల కల సాకారం అయ్యే అవకాశం

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

నేడు ముఖ్యమంత్రి బాసర సరస్వతీదేవి ఆలయ పునర్నిర్మాణ పనులు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణానికి భూమి పూజలతో పాటు ‘ట్రిపుల్ ఐటీ’ పర్యటన ఖరారైన నేపథ్యంలో నూతన రాష్ట్ర యూనివర్సిటీ ఏర్పాటు అంశం మళ్లీ ప్రాధాన్యం సంతరించుకుంది. విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ విశ్వవిద్యాలయాల సంస్కరణలకు శ్రీకారం చుట్టిన రేవంత్ రెడ్డి, గతంలో ఇచ్చిన హామీకి ఇప్పుడు కార్యరూపం దాల్చే దిశగా ముందడుగు వేస్తారనే ఆశాభావం వ్యక్తమవుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాసరలో ‘సరస్వతీ యూనివర్సిటీ’ ఏర్పాటు ప్రారంభ ప్రక్రియపై ‘బాసర ట్రిపుల్ ఐటి’ పర్యటనలో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తారని స్థానికులు ఆశిస్తున్నారు. దశాబ్దాల కలగా ఉన్న ఈ యూనివర్సిటీ ఏర్పాటు దిశగా కొత్త దారులు తెరుచుకుంటాయనే విశ్వాసం జిల్లావ్యాప్తంగా వ్యక్తమవుతోంది.

రాష్ట్రంలో ‘కొత్త విశ్వవిద్యాలయం’ ఏర్పాటు అనగానే ప్రజల్లో ఆశలు రేగడం సహజం, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లో అయితే అది కేవలం ఒక విద్యాసంస్థ కాదు తరాల భవిష్యత్తుకు మార్గదర్శి. అయితే యూనివర్సిటీ అనేది కేవలం రాజకీయ ప్రకటన కాదు. అది అమలు చేయలేకపోతే ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తాయి. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా సహజ సంపదలతో నిండిన అరణ్య ప్రాంతం. గిరిజన సంస్కృతికి ప్రతీక. తెలంగాణ రాష్ట్ర పటంలో ప్రత్యేక చరిత్ర కలిగిన నేల. కానీ రాజకీయ నిర్ణయాల వద్దకు వస్తే. ఇదే నేల వరుసగా నిర్లక్ష్యానికి, వివక్షకు గురవడం విచారకరం.

**ముఖ్యమంత్రి చొరవతో ..**

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రజల దశాబ్దాల ఆకాంక్ష, విద్యా వెనుకబాటును గుర్తిస్తూ ప్రత్యేక చొరవతో, రాజకీయ, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ‘ఆలస్యానికి’ అవకాశం ఇవ్వకుండా, అమ్మవారి సన్నిధి బాసరలో శ్రీ సరస్వతీ దేవి పేరిట నూతన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని నిర్మల్ బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రకటించి, అప్పటికప్పుడు అదే వేదిక నుండే ‘ప్రణాళికల తయారీ’ బాధ్యతను మంత్రి జూపల్లి కృష్ణారావుకి అప్పగించినపుడు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రజల్లో ఒక కొత్త ఆశోదయం కనిపించింది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ఉన్నత విద్యా కేంద్రం ఇప్పుడు నిజం కానుందన్న నమ్మకం కలిగింది.

**నూతన దిశానిర్దేశం**

ముఖ్యంగా తాత్కాలికంగా ‘ట్రిపుల్ ఐటీ



ప్రాంగణం’ లోనే ప్రారంభిస్తామని అధికారిక ప్రకటన చేయడం ఆశలకు బలాన్నిచ్చింది. కానీ నెలలు గడుస్తున్నా అమలు దిశగా స్పష్టమైన పురోగతి కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తూ, ముఖ్యమంత్రి ప్రకటన ప్రశ్నార్థకమైంది. ఈ నేపథ్యంలో రేపటి పర్యటన ఖరారైన సందర్భంలో నూతన యూనివర్సిటీ ఏర్పాటు అంశం మళ్లీ ఊపిరి పోసుకుంది. ఈ దశాబ్దాల ఆకాంక్షకు నూతన దిశానిర్దేశం లభిస్తుందనే విశ్వాసం జిల్లావ్యాప్తంగా వ్యక్తమవుతోంది.

**ప్రకటన తప్పిస్తే..**

యూనివర్సిటీ ఏర్పాటు ఒక క్రమబద్ధమైన, చట్టబద్ధమైన ప్రక్రియ. అవసరాల గుర్తింపు నుంచి కాన్సెప్ట్ నోట్, డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (DPR), భూసేకరణ, బడ్జెట్ కేటాయింపు, చట్టం రూపకల్పన వంటి దశలు పూర్తి కావాలి. కాన్సెప్ట్ నోట్ దిశను నిర్ధారిస్తే, DPR పూర్తి ప్రణాళికను ఇస్తుంది. భూమి, నిధులు లేకుండా ప్రాజెక్ట్ ముందుకు సాగదు. శాసనసభ ఆమోదంతో ప్రత్యేక చట్టం ద్వారా యూనివర్సిటీకి చట్టబద్ధ హోదా వస్తుంది. ప్రస్తుతం బాసర యూనివర్సిటీ విషయంలో ప్రకటన తప్ప మిగతా దశల్లో స్పష్టమైన పురోగతి కనిపించడం లేదు.

**భావితరాల కోసం...**

ఇది సాధారణ ప్రాజెక్ట్ కాదు.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా విద్యా భవిష్యత్తుకు కీలకం. బాసరలో యూనివర్సిటీ ఏర్పడితే పేద, గిరిజన విద్యార్థులకు సమీపంలోనే ఉన్నత విద్య, పరిశోధన, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ‘శ్రీ జ్ఞానసరస్వతీ విశ్వవిద్యాలయ సాధన సమితి’ రెండుదశాబ్దాలుగా ఈ లక్ష్యంతో పోరాడుతోంది. 2009లో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో నిర్మల్ పీజీ కళాశాలను యూనివర్సిటీగా అభివృద్ధి చేయాలనే ప్రతిపాదనతో రూ.55 కోట్ల మంజూరీ కూడా లభించింది. కానీ తరువాత ఇది అమలు కాలేదు. తెలంగాణ ఏర్పాటుకు తర్వాత కూడా గత ప్రభుత్వ హయాంలో ఈ అంశం పక్కనపడింది. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన ఆశలు పెంచింది. ఇప్పుడు ఆ ప్రకటనను అమలు చేయడమే ప్రజల్లో నమ్మకం కలిగిస్తుంది.

# బీఆర్ఎస్‌లో చేరే ప్రసక్తే లేదు

- ఏ తప్పు చేయకపోయినా మెడబట్టి బయటకు గెంటేశారు
- పార్టీలు మారడం అంటే దుస్తులు మార్చినంత తేలికకాదు
- రాజకీయాల్లో నైతిక విలువలు, వ్యక్తిగత గౌరవం ముఖ్యం
- ప్రజా సమస్యల పరిష్కారానికే నా పోరాటం
- పార్టీ మార్పుపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ క్లారిటీ

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన పుకార్లపై ఘాటుగా స్పందించారు. తాను మళ్లీ బీఆర్ఎస్‌లో చేరబోతున్నానంటూ జరుగుతున్న ప్రచారాలను పూర్తిగా ఖండిస్తూ, అలాంటి పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రాదని స్పష్టం చేశారు. శామీర్‌పేటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ‘‘ఎలాంటి తప్పు చేయకపోయినా నన్ను మెడ పట్టి బయటకు గెంటేసిన పార్టీలోకి తిరిగి వెళ్తానని ప్రచారం చేయడం దారుణం. ఇది కేవలం పిచ్చి ప్రచారం మాత్రమే. పార్టీలు మారడం అంటే దుస్తులు మార్చినంత సులభం కాదు. ఒక వ్యక్తి తన ఆత్మగౌరవాన్ని, రాజకీయ విలువలను పణంగా పెట్టుకుని ఇలా నిర్ణయాలు తీసుకోడు’’ అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

గతంలో తనపై జరిగిన పరిణామాలను గుర్తుచేసుకుంటూ, ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ‘‘నన్ను ఎన్నో అవమానాలకు గురి చేశారు. రాత్రికి రాత్రే పార్టీ నుంచి బర్తరఫ్ చేశారు. అధికార బలాన్ని ఉపయోగించి వ్యక్తిగతంగానూ ఇబ్బందులకు గురిచేశారు. ఆ సమయంలో నేను ఎదుర్కొన్న మానసిక వేదనను మాటల్లో చెప్పలేను’’ అని పేర్కొన్నారు. రాజకీయాల్లో నైతిక విలువలు, వ్యక్తిగత గౌరవం ఎంతో ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు.

ఇటీవల కరీంనగర్‌లో తన పార్టీ మార్పుపై పోస్టర్లు వెలువడటం, కొన్ని వర్గాలు ఆరోపణలు చేయడం తనను బాధించిందని ఈటల రాజేందర్ తెలిపారు. ‘‘నన్ను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ఇలాంటి ప్రచారం చేస్తున్నారు. ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు. కానీ ప్రజలు నిజం తెలుసుకుంటారు’’ అని అన్నారు. తాను ప్రస్తుతం ఉన్న రాజకీయ పార్టీలోనే కొనసాగుతానని ఆయన మరోసారి స్పష్టం చేశారు. ‘‘నేను తీసుకున్న నిర్ణయాలు ప్రజల ప్రయోజనాల కోసం. వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీలు మారే వ్యక్తిని నేను కాదు. నాకు రాజకీయాలు అంటే ప్రజాసేవ. ఆ దిశగా నా ప్రయాణం కొనసాగుతుంది’’ అని వెల్లడించారు.

రాజకీయ ప్రత్యర్థులపై కూడా ఈటల రాజేందర్ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ‘‘కొంతమంది నాయకులు స్వప్రయోజనాల కోసం ప్రచారం చేస్తున్నారు. అబద్ధాలను



నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ప్రజలు ఇప్పుడు చాలా అవగాహన కలిగి ఉన్నారు. వారు నిజంఅబద్ధం మధ్య తేడాను సులభంగా గుర్తిస్తారు’’ అని పేర్కొన్నారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై కూడా ఆయన అభిప్రాయం వెల్లడించారు. రాష్ట్రంలో రాజకీయాలు విలువలు కోల్పోతున్నాయని, వ్యక్తిగత దూషణలు, అప్రతిష్ఠ కలిగించే ప్రయత్నాలు పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ‘‘రాజకీయాలు అంటే ప్రజల సమస్యలపై చర్చించాలి. అభివృద్ధి, సంక్షేమం గురించి మాట్లాడాలి. కానీ ఇప్పుడు వ్యక్తిగత విమర్శలకే పరిమితమవుతున్నాయి’’ అని అన్నారు.

ఇక తన భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై మాట్లాడుతూ, ప్రజలతో మరింత సన్నిహితంగా ఉండాలని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ‘‘నా రాజకీయ ప్రయాణం ప్రజల కోసం. వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవడం నా బాధ్యత. ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా, ఎలాంటి ప్రలోభాలు వచ్చినా నేను నా మార్గాన్ని మార్చను’’ అని స్పష్టం చేశారు. ఈటల రాజేందర్ వ్యాఖ్యలతో ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో చర్చలు మరింత వేడెక్కాయి. ఆయన స్పష్టమైన వైఖరి వల్ల పుకార్లకు కొంతవరకు చెక్ పడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మరోవైపు, ఈ వ్యాఖ్యలు భవిష్యత్ రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపే అవకాశముంది. మొత్తంగా, తనపై జరుగుతున్న ప్రచారాలను ఖండిస్తూ, తన రాజకీయ నిబద్ధతను మరోసారి ప్రకటించిన ఈటల రాజేందర్, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చలకు దారితీయడం ఖాయం.

# పిప్పిరిలో సీఎం సభనువిజయవంతం చేయండీ

- ప్రజా ప్రభుత్వంపై విశ్వాసాన్ని పెంపొందించే వేదికగా మార్చాలి.
- జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లె పూల నర్సయ్య.

**బజార్హత్నూర్-డిడి9వార్త :-**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరులసమావేశంలో ఆదివారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య మాట్లాడుతూ, ఏప్రిల్ 6 సోమవారం పిప్పిరి గ్రామంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ఘన విజయం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగామాట్లాడుతూ, రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి వచ్చినంక ప్రతి వర్గానికీ న్యాయం జరిగే విధంగా పాలన కొనసాగుతోందనిపేర్కొన్నారు.రైతులకు ఆర్థిక భరోసా, మహిళలకు స్వావలంబన,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు.పిప్పిరి గ్రామంలో జరగనున్న సీఎం సభ కేవలం రాజకీయ సమావేశం మాత్రమే కాకుండా, ప్రజా ప్రభుత్వ పని తీరుకు అద్దం పట్టే వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ సభ ద్వారా రాష్ట్ర అభివృద్ధి దిశగా తీసుకున్న నిర్ణయాలు, భవిష్యత్ కార్యాచరణను ప్రజలకు వివరించనున్నట్లు చెప్పారు.అలాగే, ఈ సభ సందర్భంగా మండల ప్రజల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా భూతాయి చెరువు ఆయకట్టు విస్తరణ కోసం మండల వాసుల తరఫున సీఎంకు వినతి అందజేయనున్నట్లు చెప్పారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను ప్రస్తావిస్తూ, నిజమైన ఏజెన్సీ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు న్యా



యం చేయాలని విజ్ఞప్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.ఇవి మాత్రమేకాకుండా మండలంలోని పలు అభివృద్ధి, మౌలిక సదుపాయాల సమస్యలను కూడా సీఎం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.ఈ సభను విజయవంతం చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ బలాన్ని మరోసారి చాటాల్సిన అవసరం ఉందన్నారు.సబ్బండ వర్గాల ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు, యువకులు, కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారు.మండల కన్వీనర్ జల్కె పాండురంగ్,మాజీ నెట్ క్యాప్ డైరెక్టర్ చిలుకూరి భూమన్న, స్థానిక కాంగ్రెస్ నాయకులు దీసి విజేందర్, స్వామి, సూర్య వంశీపాండురంగ్ ,మ్యాకల కిషన్, ముతన్న, శ్రీనివాస్, శివుడు, రజాక్,రమణ,నరేష్,రవి, మాధవ్, రాజు, ఇందల్, విట్టల్, కొత్త రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ఆదిలాబాద్ ఎమ్మార్పీఎస్ డిమాండ్ తో కూడిన విజ్ఞప్తి.

- **కుప్టి ప్రాజెక్టుపై,ఆదిలాబాద్ లో యూనివర్సిటీ పై స్పష్టత ఇవ్వాలి.**
- **బజార్ హత్నూర్ మండలం కేంద్రంలో శాశ్వత ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలి.**
- **పిప్పిరి ప్రక్కనున్నవర్తమన్నూర్ గ్రామాన్ని దత్తత తీసుకోవాలి.**
- **ఆరెల్లి మల్లేష్ మాదిగఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు.**

**బజార్ హత్నూర్-డిడి9వార్త :**

ఇచ్చోడ మండల కేంద్రంలో ఆదిలాబాద్ జిల్లా ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతూ. ఈనెల 6న అనగా సోమవారం బోథ్ నియోజవర్గం. బజార్ హత్నూర్ మండల పరిధిలోని పిప్పిరి గ్రామానికి తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నందున ఆయన రాకను స్వాగతిస్తూ వారి దృష్టికి పలుసమస్యలు తీసుకువస్తున్నాం దశాబ్దాల కాలం పాటు బోథ్ నియోజవర్గం వివక్షకు, అణిచివేతకు గురవుతుంది, పుష్కలమైన జల సంపద, అటవీసంపద ఆహ్లాదకరమైన వాటర్ ఫాల్స్, పురాతనమైన సిరిచేల్మా మల్లికార్జున స్వామి ఆలయం పుణ్యక్షేత్రాలు ఉన్నా కూడా నాటి స్వాతంత్ర పోరాటంతో మొదలుకొని నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించేతవరకు తిరుగుబాటుకు తిలకం దిద్ది అలుపెరుగని పోరాటం చేసిన ఎందరో ఉద్యమకారులు కలిగిన నేల ఈ ప్రాంతం. కానీ,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వరకు అభివృద్ధిలో సంక్షేమంలోఅడుగడుగునా వివక్షతకు అణిచివేతకుగురవడంబాధాకరమన్నారు.ఇలాంటిపరిస్థితుల్లో మీ ప్రజా పాలన రావడానికి ఈ ప్రాంతం నుంచి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ప్రారంభమైందని దాని ద్వారా అధికారంలోకి రావడం శుభ పరిణామంగా భావిస్తున్న ఈనేపథ్యంలో అన్ని రంగాలలో వెనుకబాటుకు గురవుతున్న ఈప్రాంత అభివృద్ధి సంక్షేమంపై దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న కుప్టి ప్రాజెక్టు,ఆదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీ, బజారత్నూర్ మండల కేంద్రంలోప్రభుత్వశాశ్వతకార్యాలయాలు,అలాగే పిప్పిరి గ్రామానికి ఆనుకొని ఉన్న మెజార్టీ 80శాతం ఆదివాసులు ఉన్న వర్తమాన్నురు గ్రామాన్ని దత్తత తీసుకోవాలని, ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నట్లుతెలిపారు.ఈకార్యక్రమంలోఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, సీనియర్ నాయకులు ఇండ్ల ఎల్లన్న మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా పెల్లి నవీన్ మాదిగ, ఉపాధ్యక్షులు గైక్వాడ్ సూర్యకాంత్ మాదిగ, తరుడి శంకర్,ఓ యుయూనివర్సిటీ విద్యార్థి నేతలు లక్ష్మీకాంత్,కడదారపు నవీన్, పరమేష్, చందల అశోక్, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.





# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

- **ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించిన పోలీస్ శాఖ**
- **నివాళులర్పించిన అదనపు డీసీపీలు**

**నిజామాబాద్ జిల్లా 05ఏప్రిల్ (డీడీ9 వార్త) :**

భారత మాజీ ఉప ప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు అదనపు డీసీపీలు జి.బస్వా రెడ్డి, కె.రామ్ చందర్ రావ్ ముఖ్య అతిథులుగా హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశాభివృద్ధిలో జగ్జీవన్ రామ్ పోషించిన పాత్ర అద్వితీయమని కొనియాడారు. విద్య ద్వారానే సామాజిక సాధికారత సాధ్యమని నమ్మిన ఆయన, 1935లోనే అఖిలభారత అణగారిన వర్గాల లీగ్ స్థాపించి వారి హక్కుల కోసం పోరాడారని గుర్తుచేశారు. దేశ రక్షణ మంత్రిగా 1971 యుద్ధ విజయంలోనూ, వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవ ఫలాలను అందించడంలోనూ ఆయన మేధస్సు చిరస్మరణీయమని ప్రశంసించారు. నిజాయితీ, నిబద్ధతకు నిలువుటద్దంలా నిలిచిన ఆయన జీవితం నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సతీష్, వినోద్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు సంతోష్ రెడ్డి, సాయన్న, సిసిఆర్బి ఎస్సైలు శివరాం, విజయ్ కుమార్, సూపరింటెండెంట్ శంకర్ మరియు వివిధ విభాగాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే ఆదిలాబాద్ అభివృద్ధి

- **తెలంగాణ కాంగ్రెస్ విచార విభాగ కన్వీనర్ తుల అరుణ్ కుమార్**

**ఆదిలాబాద్ జిల్లా, ఏప్రిల్ 05(డి డి 9 వార్త ):-**

బోథ్, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి చెందుతోందని తెలంగాణ కాంగ్రెస్ విచార్ విభాగ్ కన్వీనర్ తుల అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక చట్ల ఉమేష్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో ఒకే ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నప్పటికీ వెనుకబడ్డ ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేయాలనే ముఖ్య ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి జిల్లాకు వందలాది కోట్లు కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నారని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈనెల 6వ తేదీన సీఎం పిప్రి గ్రామంలో బోథ్, ఆదిలాబాద్ నియోజకవర్గాల్లో చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపనలు ప్రారంభించను న్నట్లు తెలిపారు. ముఖ్య అభివృద్ధి కార్యక్రమాలు

- 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణం (కుచులాపూర్, ధనూర్, కుప్పి ప్రాంతాల్లో) అంచనా వ్యయం: ₹9.00 కోట్లు (₹900.45 లక్షలు)
- పీఎంజీఎస్వై III పథకం కింద రోడ్డు నిర్మాణం (కొండాపూర్ ప్రాంతం) అంచనా వ్యయం: ₹13.46 కోట్లు
- లాండ్ సాండ్ చెక్ డ్యామ్ నిర్మాణం (ఆదిలాబాద్ రూరల్) అంచనా వ్యయం: ₹6.43 కోట్లు
- ఇరిగేషన్ ప్రాజెక్టులు (ముత్నూర్, చిక్కాస్ వాగు తదితర ప్రాంతాలు) అంచనా వ్యయం: ₹97.38 కోట్లు
- పిప్రి, తేజాపూర్, చిన్న బుగ్గారం ప్రాంతాల్లో అభివృద్ధి పనులు అంచనా వ్యయం: ₹141.07 కోట్లు
- పురపాలక శాఖ అభివృద్ధి పనులు (ఆదిలాబాద్ మున్సిపాలిటీ) అంచనా వ్యయం: ₹30.00 కోట్లు
- గురుకుల పాఠశాల భవన నిర్మాణం (జైనత్ ప్రాంతం) అంచనా వ్యయం: ₹20.00 కోట్లు
- మహిళా గురుకుల విద్యాలయం నిర్మాణం (ఆదిలాబాద్) అంచనా వ్యయం: ₹20.00 కోట్లు
- నాగోబా ఆలయ అభివృద్ధి పనులు (కేస్లాపూర్, ఇంద్రవెల్లి మండలం) అంచనా వ్యయం: ₹20.40 కోట్లు
- ఐటీడీఏ కార్యాలయ భవన నిర్మాణం (ఉట్నూర్) అంచనా వ్యయం: ₹15.00 కోట్లు

ఈ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్, రహదారులు, సాగునీరు, విద్యా రంగం మరియు పట్టణాభివృద్ధి వంటి కీలక రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోనున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, ప్రజా సంక్షేమం పట్ల ఉన్న కట్టుబాటును ఈ కార్యక్రమాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయని గుర్తు చేశారు.
బోత్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి వివేక్ వెంకట స్వామి, మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడె గజేందర్, డిసిసి అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్, , ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాసరెడ్డి, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల్ చారి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రాజు యాదవ్, మాజీ ఎంపిటిసి చట్ల ఉమేష్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ లోపు పోశెట్టి, నాయకులు చిలుకూరి భూమన్న, వినయ్ రెడ్డి, అబ్రార్, నరేందర్, పాటిల్, తదితరులు పాల్గొన్నారు.



# జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

- **ఆర్మూర్‌లో ఘనంగా జయంతి వేడుకలు - నివాళులర్పించిన**
- **విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు**

**నిజామాబాద్ జిల్లా 05ఏప్రిల్ (డీడీ9 వార్త) :**

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడటమే కాకుండా, సామాజిక సమానత్వం మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన ధీశాలి బాబు జగ్జీవన్ రామ్ అని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆదివారం ఆర్మూర్ పట్టణంలో విహెచ్‌పీ, బజరంగ్ దళ్ శాఖల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 1908 ఏప్రిల్ 5న శోభీరామ్, బసంతి దేవి దంపతులకు జన్మించిన జగ్జీవన్ రామ్, అట్టడుగు వర్గాల గొంతుకగా మారి రాజకీయ, సామాజిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారని ప్రశంసించారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పీ జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్, జిల్లా విశేష సంపర్క్ ప్రముఖ్ అల్జపూర్ అక్షయ్, నగర కార్యదర్శి కొంగి రవి, జిల్లా ప్రచార ప్రముఖ్ బొచకర్ నిఖిల్, నగర సంయోజక్ కత్తి శ్రీను, సేవ ప్రముఖ్ ప్రేమ్, సురక్ష ప్రముఖ్ ప్రవీణ్, బోబిడే కరణ్, అరవింద్, అనురాగ్, సచిన్, బబ్బి తదితరులు పాల్గొన్నారు.




# కుప్పిటి ప్రాజెక్టుపై, యూనివర్సిటీ పై స్పష్టత ఇవ్వాలి.

- **వార్త మన్నూర్ గ్రామన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలి**
- **పిప్పిరి ప్రక్కనున్న వర్తమన్నూర్ గ్రామాన్ని దత్తత తీసుకోవాలి**
- **వార్తమన్నూర్ గ్రామానికి రోడ్డు సదుపాయలు కల్పించాలి**

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి 9 వార్త న్యూస్ )**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఆయ బోథ్ నియోజవర్గం. బజార్ హత్నూర్ మండల పరిధిలోని పిప్పిరి గ్రామానికి తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి వారు వస్తున్నందున సీఎం రాకను స్వాగతిస్తూ వారి దృష్టికి పలు సమస్యలు తీసుకువస్తున్నాం దశాబ్దాల కాలం పాటు బోథ్ నియోజవర్గం వివక్షతకు అణిచివేతకు గురవుతుంది, పుష్కలమైన జల సంపద, అటవీ ఆహ్లాదకరమైన వాటర్ ఫాల్స్, పురాతనమైన సిరిచేల్మా మల్లికార్జున స్వామి ఆలయం పుణ్యక్షేత్రాలు ఉన్నా కూడా నాటి స్వాతంత్ర పోరాటంతో మొదలుకొని నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించేతవరకు తిరుగుబాటుకు తిలకం దిద్ది అలుపెరుగని పోరాటం చేసిన ఎందరో ఉద్యమకారులు కలిగిన నేల ఈ ప్రాంతం, కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వరకు అభివృద్ధిలో సంక్షేమంలో అడుగడుగునా వివక్షతకు అణిచివేతకు గురవడం బాధాకరం, ఇలాంటి పరిస్థితుల్లో మీ ప్రజా పాలన రావడానికి ఈ ప్రాంతం నుంచి పీపుల్స్ పాదయాత్ర ప్రారంభమైందని దాని ద్వారా అధికారంలోకి రావడం శుభ పరిణామంగా భావిస్తున్న ఈ నేపథ్యంలో అన్ని రంగాలలో వెనుకబాటుకు గురవుతున్న ఈ ప్రాంత అభివృద్ధి సంక్షేమంపై దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న కుపిటి ప్రాజెక్టు మరియు యూనివర్సిటీ, బజారత్నూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ శాశ్వత కార్యాలయాలు, అలాగే పిప్పిరి గ్రామానికి ఆనుకొని ఉన్న మెజార్టీ 80 శాతం ఆదివాసులు ఉన్న వర్తమానూరు గ్రామాన్ని దత్తత తీసుకోవాలని, ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పక్షాన విజ్ఞప్తి. ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నవారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, సీనియర్ నాయకులు ఇండ్ల ఎల్లన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా పెల్లి నవీన్ మాదిగ, ఉపాధ్యక్షులు గైక్వాడ్ సూర్యకాంత్ మాదిగ, తరుడి శంకర్ ఓయు యూనివర్సిటీ విద్యార్థి నేతలు లక్ష్మీకాంత్ కడదారపు నవీన్, పరమేష్, చందల అశోక్, నవీన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు





# దేశ ముఖచిత్రం బాబు జగ్జీవన్ రామ్

- **బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్**
- **ఘనంగా 119వ జయంతి వేడుకలు**

**బోధన్, నిజామాబాద్**

**ఈజిల్లా 05ఏప్రిల్ (డీడీ9 వార్త) :**

భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ (బాబూజీ) 119వ జయంతి వేడుకలను బోధన్ పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహంతో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 1908లో బీహార్‌లోని చంద్వాలో జన్మించిన జగ్జీవన్ రామ్, తన జీవితాంతం సామాజిక న్యాయం మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా పట్టణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి బాబూజీ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మశారత్ రెడ్డి, వైస్ చైర్మన్ ఇలియాజ్, టౌన్ సీఐ వెంకన్నారాయణ, తహసీల్దార్ విట్టల్, కౌన్సిలర్లు విద్యాసాగర్, పాపారావు, నాగేశ్వరరావు, రత్నాకర్, ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ డివిజన్ కన్వీనర్ నీరడి ఈశ్వర్, కోకన్వీనర్లు నీరడి రవి, సింగిడే పాండు, దళిత నాయకులు శంకర్, రమేష్, నాగనాథ్, విట్టల్, పోశెట్టి, కందరే శంకర్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు




# దేశ ముఖచిత్రం బాబు జగ్జీవన్ రామ్

- **బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్**
- **ఘనంగా 119వ జయంతి వేడుకలు**

**నిజామాబాద్ జిల్లా 05ఏప్రిల్ (డీడీ9 వార్త) :**

భారతదేశం ఒక పుస్తకమైతే, దానికి ముఖచిత్రం లాంటి వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా ఆదివారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.. జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు అజరామరమని ప్రశంసించారు. రక్షణ మంత్రిగా పాకిస్థాన్‌పై భారత్ సాధించిన విజయంలో ఆయన పాత్ర మరువలేనిదని, అలాగే వ్యవసాయ మంత్రిగా దేశంలో హరిత విప్లవానికి నాంది పలికి అన్నపూర్ణగా మార్చారని గుర్తుచేశారు. కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల హక్కుల కోసం ఆయన తెచ్చిన సంస్కరణలు నేటికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ శతాబ్దపు భరతమాత ముద్దుబిడ్డగా, సామాజిక విప్లవ యోధుడిగా జగ్జీవన్ రామ్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బుస్స ఆంజనేయులు, మాడవేడి వినోద్ కుమార్, శ్రీలత, నారాయణ రెడ్డి, రేఖ, రుక్మిణి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.





## నష్టపోయిన ప్రతి రైతుకూ న్యాయం చేస్తాం : ఏఓ శ్వేత

**బోధన్, నిజామాబాద్ జిల్లా 05ఏప్రిల్ (డీడీ9 వార్త) :**

సాలూర మండలంలో శనివారం సాయంత్రం కురిసిన అకాల వడగండ్ల వాన వల్ల మండలంలో పంట నష్టం వాటిల్లిందని మండల వ్యవసాయ అధికారి శ్వేత తెలిపారు. ఆదివారం సాలూర మండల కేంద్రంతో పాటు మందర్న, హున్స, ఖాజాపూర్ గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రాథమిక అంచనా ప్రకారం మండల వ్యాప్తంగా మొత్తం 2,577 ఎకరాల్లో వివిధ పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించామని వివరించారు. అందులో 1,650 ఎకరాల్లో వరి, 820 ఎకరాల్లో మొక్కజొన్న, 58 ఎకరాల్లో మామిడి, 49 ఎకరాల్లో అరటి తోటలు వడగండ్ల ధాటికి ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి ఎకరాన్ని సర్వే చేసి, నష్టపోయిన రైతుల వివరాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు అందజేస్తామని, రైతులకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఆమె వెంట వ్యవసాయ శాఖ సిబ్బంది, స్థానిక రైతులు ఉన్నారు.



## ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి

- విద్యార్థి సంఘాల జేఏసీ డిమాండ్

**బోధన్, నిజామాబాద్ జిల్లా 05ఏప్రిల్ (డీడీ9 వార్త) :**

బోధన్ డివిజన్ వ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థలు సాగిస్తున్న ఫీజుల దోపిడీని తక్షణమే అరికట్టాలని విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ దేవర్ల నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. సాలూర, హున్స, మందర్న, ఖాజాపూర్, ఫతేపూర్ వంటి గ్రామాల నుంచి పట్టణానికి వచ్చే అమాయక విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి అడ్మిషన్లు చేసుకుంటున్నారని విమర్శించారు. అడ్మిషన్ సమయంలో చెప్పని ఫీజులను, ఆ తర్వాత డెవలప్‌మెంట్, పుస్తకాలు, యూనిఫాం, బస్సు ఫీజుల పేరిట అదనంగా వసూలు చేస్తూ తల్లిదండ్రుల రక్తాన్ని పీల్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు కట్టలేదని విద్యార్థులను తరగతి గదుల నుంచి బయటకు గెంటేయడం చట్టవిరుద్ధమని, అటువంటి స్కూళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కనీస మౌలిక సదుపాయాలు, అర్హత గల ఉపాధ్యాయులు, ఫైర్ సేఫ్టీ లేని భవనాల్లో పాఠశాలలు నిర్వహిస్తున్నా ఎంఈఓ, డీఈఓలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఒక తరగతి గదిలో 40 మంది ఉండాలనే నిబంధన ఉన్నా, 60 మందిని కూర్చోబెట్టి వ్యాపారం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులను కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోకన్వీనర్ సంజయ్, మోషిన్, రాజు, రాజన్న, నరేందర్, ప్రశాంత్, శ్రీకాంత్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**డిడి9 వార్త గుడిహత్నూర్ :**

భారతదేశ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మొదటగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పలువురు నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు. దేశంలో పేదలు, అణగారిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు.వక్తలు మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం నెలకొల్పడంలో బాబు జగ్జీవన్ రామ్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరించి ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్యామల జగదీష్ శభాష్ కుంట భగవాన్లు భీమ్రావు తదితరులు పాల్గొన్నారు .







# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- వడగండ్ల బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే షకీల్
- సాలూర మండలంలో దెబ్బతిన్న పంటల పరిశీలన

**బోధన్, నిజామాబాద్ జిల్లా 05ఏప్రిల్ (డీడీ9 వార్త) :**

అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమేర్ డిమాండ్ చేశారు. శనివారం రాత్రి కురిసిన భారీ వడగండ్ల వానకు సాలూర మండలంలోని సాలూర, ఖాజాపూర్, హున్స, మందర్న గ్రామాల్లో పంటలు పూర్తిగా దెబ్బతినగా ఆదివారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా షకీల్ అమేర్ మాట్లాడుతూ.. చేతికొచ్చిన వరి, మొక్కజొన్న పంటలు అకాల వర్షంతో నేలపాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మామిడి తోటల్లో కాయలు పూర్తిగా రాలిపోయి రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయారని పేర్కొన్నారు. అదును చూసి కురిసిన వడగండ్ల వాన అన్నదాతను తీవ్ర నిరాశకు గురిచేసిందని, క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించి యుద్ధ ప్రాతిపదికన పరిహారం అందేలా చూడాలని కోరారు.ప్రభుత్వం స్పందించి రైతులకు భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ గంగారెడ్డి, జాడి నర్సయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం

- వడగండ్ల బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు
- హున్సా, మందర్న, ఖాజాపూర్ గ్రామాల్లో పంటల పరిశీలన
- ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిహారం ఇప్పిస్తామని హామీ

**బోధన్, నిజామాబాద్ జిల్లా 05ఏప్రిల్ (డీడీ9 వార్త) :**

అకాల వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు ఎవరూ అధైర్యపడవద్దని, ప్రభుత్వం ద్వారా తగిన పరిహారం అందించి అండగా ఉంటామని కాంగ్రెస్ నాయకులు భరోసా ఇచ్చారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం కాంగ్రెస్ నాయకుల బృందం సాలూర మండలంలోని హున్స, మందర్న, ఖాజాపూర్ గ్రామాల్లో పర్యటించింది. శనివారం కురిసిన వడగండ్ల వానకు దెబ్బతిన్న వరి, మొక్కజొన్న పంటలను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రకృతి ప్రకోపానికి అన్నదాతలు తీవ్రంగా నష్టపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే వ్యవసాయ అధికారులతో మాట్లాడామని, దెబ్బతిన్న ప్రతి ఎకరాన్ని సర్వే చేయించి సమగ్ర నివేదికను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. గత ఏడాది మంజీరా నది వరదల వల్ల పంటలు పూర్తిగా నష్టపోయిన హున్స, మందర్న, ఖాజాపూర్ తదితర గ్రామాల రైతులకు రావాల్సిన పంట నష్టం నిధులపై కూడా వారు స్పందించారు. బకాయి ఉన్న ఆ నిధులను ప్రభుత్వం నుంచి వెంటనే ఇప్పించేలా తగిన చర్యలు తీసుకుంటామని రైతు సోదరులకు హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బాధిత రైతులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన వివరాలు.

**బజార్ హత్నూర్ -డిడి 9వార్త :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి సోమవారం రోజు ఉదయం 10 గంటలకు బేగంపేట విమానాశ్రయం చేరుకొని 10.20 హెలిక్యాప్టర్ ఎక్కుతారు. 11 గంటలకు నిర్మల్ జిల్లా బాసర చేరుకుని బాసర సరస్వతీ అమ్మ వారిని దర్శనంచేసుకుంటారు.అటు తరువాత గుడి ఉత్తర ద్వారా గోపురంకు భూమి పూజ చేసి, విశ్రాంతి భవనంలో ఒక గంట బస చేస్తారు. అక్కడ నుంచి హెలిక్యాప్టర్ ఎక్కిపగలు 2.15గంటలకు ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం లోని పిప్రి బహిరంగ సభ లో 99 రోజుల ప్రజాపాలన ప్రణాళిక కార్యక్రమంలోపాల్గొంటారు. అనంతరం 4.20 గంటలకు హెలికాప్టర్ ఎక్కి హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అయి 5.30 గంటలకు చేరుకుంటారు.



FROM:
THE PRIVATE SECRETARY TO THE HON'BLE CHIEF MINISTER,
GOVERNMENT OF TELANGANA, HYDERABAD.

FOLLOWING IS THE TOUR PROGRAMME OF **SRI A. REVANTH REDDY**, HON'BLE **CHIEF MINISTER**, GOVERNMENT OF TELANGANA IN **NIRMAL / ADILABAD** ON **6th APRIL, 2026**(.)

| 06.04.2026 (MONDAY) | | |
|---|---|---|
| 10.00 AM | DEP. RESIDENCE TO BEGUMPET AIRPORT, HYDERABAD | |
| 10.20 AM | DEP. BEGUMPET AIRPORT, HYDERABAD | BY HELICOPTER |
| 11.00 AM | ARR. HELIPAD AT **BASARA, NIRMAL DISTRICT** AND PROCEED TO RAJANNA GUEST HOUSE IN TEMPLE PREMISES | |
| **11.10 – 12.10 PM** | **VISIT TO SRI GNANA SARASWATI DEVI DEVASTHANAM, BASARA, NIRMAL DISTRICT** | |
| **12.15 – 12.30 PM** | **BHOOMI PUJA FOR THE TEMPLE RENOVATION WORKS AT NORTH RAJAGOPURAM** | |
| 12.30 – 1.30 PM | RESERVE | |
| 1.45 PM | DEP. HELIPAD AT BASARA, NIRMAL DISTRICT | BY HELICOPTER |
| 2.15 PM | ARR. HELIPAD AT **PIPRI VG., BAZARHATHNOOR MDL, ADILABAD DISTRICT** | |
| **2.20 – 2.30 PM** | **UNVEILING THE PLAQUE OF FOUNDATIONS AND INAUGURATIONS OF VARIOUS DEVELOPMENT WORKS** | |
| **2.30 – 4.10 PM** | **ATTEND PUBLIC MEETING, DISTRIBUTION OF ISO CERTIFICATIONS, VADDI LENI RUNALU TO BENEFICIARIES AND AWARDING CM CUP TROPHY.** | |
| 4.20 PM | DEP. HELIPAD AT PIPRI VG., BAZARHATHNOOR MDL, ADILABAD DISTRICT | BY HELICOPTER |
| 5.30 PM | ARR. BEGUMPET AIRPORT, HYDERABAD AND PROCEED TO RESIDENCE, JUBILEE HILLS | |

THE HON'BLE CHIEF MINISTER OF TELANGANA IS IN **'Z PLUS'** CATEGORY SECURITY(.) REQUEST TO MAKE NECESSARY SECURITY AND BANDOBUST ARRANGEMENTS AS PER **'Z PLUS'** CATEGORY SECURITY(.) THE BLOOD GROUP OF HON'BLE CHIEF MINISTER OF TELANGANA IS **'O+ve' (POSITIVE)**(.) PLEASE INFORM ALL CONCERNED(.) MAKE NECESSARY ARRANGEMENTS FOR ACCOMMODATION, TRANSPORT, ESCORT, SECURITY AND USUAL PROTOCOL COURTESIES (.) ALSO ARRANGE ACCOMMODATION & TRANSPORT TO SECRETARY TO CM AND CHIEF SECURITY OFFICER(.)



## సామాజిక విప్లవ యోధుడు బాబూజీ : సర్పంచ్ శివకుమార్

**బోధన్, నిజామాబాద్ జిల్లా 05ఏప్రిల్ (డీడీ9 వార్త) :**

దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను సాలూర మండలంలోని హున్స గ్రామ పంచాయతీ ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శివకుమార్ బాబూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. భారత ఉప ప్రధానిగా దేశాభివృద్ధిలో ఆయన పోషించిన పాత్ర చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముందుగా గ్రామంలోని బాబూజీ విగ్రహాన్ని పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



## విలేకరుల కుటుంబాలకు అండగా ఎంపీ గోడం నగేశ్ చేయూత ...మానవతా దృక్పథంతో ముందడుగు

**బజార్హత్నూర్--డిడి 9వార్త :**

ఉమ్మడి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు బజార్‌హత్నూర్ మండలం సమాజానికి సేవ చేయడంలో ముందుండే ప్రజాప్రతినిధిగా గుర్తింపు పొందిన ఎంపీ గోడం నగేశ్ మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. కష్టాల్లో ఉన్న విలేకరుల కుటుంబాలకు అండగా నిలుస్తూ, సహాయ హస్తం అందించారు. బజార్‌హత్నూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ దనగరి వెంకటేష్ గత ఏడాది నుండి పక్షవాతం కారణంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ గోడం నగేశ్ వెంటనే స్పందించి, సీఎం రిలీఫ్ ఫండ్ కింద వారి కుటుంబానికి రూపాయలు 4,00,000/ ఆర్థికసహాయంను చెక్కు రూపంలో ఆదివారం రోజు కార్యకర్తలతో కల్సిఆయనకు ఇంటివద్ద అందజేశారు.
అలాగే, మన తెలంగాణ రిపోర్టర్ ఓర్నీ సంతోష్ తండ్రి స్వర్గస్తులు ఓర్నీ నారాయణ అనారోగ్యంతో బాధపడిన సందర్భంలో, వారి కుటుంబం ఎదుర్కొన్న కష్టాలను దృష్టిలో ఉంచుకొని, రూపాయలు . 43,500/ ఆర్థిక సహాయం అందించారు.ఈ ఇద్దరు బాధిత కుటుంబాలు తనమండలా నికి చెందినవారే కాకుండా,తనకు సన్నిహితులు కావడంతో ఎంపీ గోడం నగేశ్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని సహాయం చేయడం గమనార్హం.ఈ సంద ర్భంగా స్థానిక ప్రజలతోమాట్లాడుతూ, ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా, మానవతావిలువలను గౌరవించే నాయకుడిగా గోడం నగేశ్ నిలిచారని అభిప్రాయపడ్డారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడే నాయకత్వమే నిజమైన ప్రజాసేవ అనికొనియాడారు.దింతో బజార్ హత్నూర్ మండల ప్రింట్ మీడియా సభ్యులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు...ఈ ర్యక్రమం లో మండల కన్వీనర్ పోరెడ్డి శ్రీనివాస్, నాయకులు, కొత్తకర్,చట్ల సుఖదేవ్, సూది నందు, వినాయక్,గణేష్, ఎట్టం రాములు, ప్రసన్నరావు తదితరులు ఉన్నారు.



# జిల్లా సమస్యలను వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలి.

- --ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్.

**బజార్హత్నూర్-డిడి 9వార్త :**

ఆదిలాబాద్ జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి అన్నెల లక్ష్మణ్ సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బజార్ హత్నూర్ మండలం పిప్రి గ్రామానికి సోమవారం సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ఆరు గ్యారెంటీలఅమలును వెంటనే చేయాలని కుప్టి ప్రాజెక్టును నిర్మించాలని డిమాండ్ చేశారు. అటవీ హక్కు పత్రాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని కోరారు. కూరగాయల సాగు జిల్లాలో ఎక్కువ ఉన్నందున కూరగాయల మార్కెటింగ్ కూరగాయ పరిశ్రమలను ఏర్పాటు చేయించాలనితెలియజేశారు. మేజర్,మీడియం ఇరిగేషన్ లేకపోయినా కనీసం మైనర్ చిన్ననీటి ప్రాజెక్టుల నైనా మంజూరు చేయాలని,రిమ్స్ సూపర్ స్పెషల్ హాస్పిటల్తో పాటు చాలా ప్రభుత్వ ఆసుపత్రిలో బోధన సిబ్బంది, వైద్య సిబ్బంది రిక్రూట్మెంట్ లేకచాలా రోగులకు అవస్థలు కలుగుతున్నాయని వెంటనే మెడికల్ స్టాఫ్ ను రిక్రూట్ చేయాలని కోరారు. బోథ్ నియోజకవర్గంలోని సప్తగుండాల జలపాతలని కలిపి టూరిజం కారిడార్గా పర్యాటక వలయంగా ప్రకటించాలని అన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఇరిగేషన్, కమ్యూనికేషన్,ఎడ్యుకేషన్ చాలా ముఖ్యమని వాటిని జిల్లా కేంద్రంలో ఏర్పాటును, అట్లనే ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ రైల్వే లైన్ ను నిర్మించేందుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపి మంజూరయ్యేలా సీఎం కృషి చేయాలని అన్నారు. జిల్లాలో విద్యా, వైద్య రంగాలు వెనుకబడటంతో పాటు చేతినిండా పని లేని కారణంగా ఉపాధి కల్పనకు అనేక పరిశ్రమలు, ఉపాధి అవకాశాల ప్రకటన చేయాలని పేర్కొన్నారు. సీఎం సభకు వచ్చి వారి సంక్షేమ కార్యక్రమాలు చెప్పడం కాదు ఈ జిల్లాకి న్యాయం చేసి వెళ్లాలని అన్నెల లక్ష్మణ్ కోరారు.





# బ్లూ – బ్లాక్ – గ్రీన్ షర్ట్స్ కవాతు సభకు పాంప్లెట్ల ఆవిష్కరణ

**నిజామాబాద్, పోతంగల్, ఏప్రిల్ 05 (డిడి9 వార్త):**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని కారేగాం గ్రామంలో ఆదివారం రోజు నిర్వహించనున్న బ్లూ - బ్లాక్ - గ్రీన్ షర్ట్స్ కవాతు సభకు సంబంధించిన పాంప్లెట్లను కారేగాం గ్రామ సర్పంచ్ నరహరి సునీల్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఏప్రిల్ 14, 2026న సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న 125 అడుగుల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కవాతు సభలో పలు డిమాండ్లను ముందుకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాలు కేటాయించాలని, ఎస్సీలకు 20 శాతం, బీసీలకు 42 శాతం, ఎస్టీలు మరియు ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అలాగే వ్యాపార దోపిడీలపై నియంత్రణ తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కారేగాం గ్రామ సర్పంచ్ నరహరి సునీల్, కొత్తపల్లి సర్పంచ్ గంగారం, కొత్తపల్లి మాజీ ఎంపిటిసి మారుతి, చేతనగర్ సర్పంచ్ సునీల్, తిరుమలాపూర్ సర్పంచ్ విజయ్, గ్రామ యువకులు విలాస్, రమేష్, విష్ణు, మహేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.







# అన్నదాతకు అంతులేని ఆవేదన.. అకాల వర్షంతో అపార నష్టం





ళ్ల వర్షానికి నెల రాలిన మామిడి కాయలు

- వడగండ్ల వానకు కుప్పకూలిన వరి, మొక్కజొన్న చేలు
- కళ్లాల్లో ఆరబెట్టిన ధాన్యం సైతం తడిసి ముద్ద

**బోధన్, నిజామాబాద్ జిల్లా 05ఏప్రిల్ (డీడీ9 వార్త) :**

ప్రకృతి ప్రకోపానికి సాలూర మండల రైతాంగం నిలువునా విలవిలలాడుతోంది. శనివారం సాయంత్రం అకస్మాత్తుగా కురిసిన వడగండ్ల వాన అన్నదాతల ఆశలపై నీళ్లు చల్లింది. మండల కేంద్రంతో పాటు ఖాజాపూర్, హున్స, మందర్న గ్రామాల్లో గాలివాన బీభత్సం సృష్టించడంతో వేలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. పంట చేతికొచ్చి, కోతలు కోద్దామనుకుంటున్న తరుణంలో ఈ విపత్తు సంభవించడంతో రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయారు. పొలాల్లో నిలబడ్డ పంటలే కాకుండా, కోతలు పూర్తి చేసి కళ్లాల వద్ద ఆరబెట్టిన ధాన్యం సైతం అకాల వర్షానికి తడిసి ముద్దయ్యింది. ఎండబెట్టిన ధాన్యపు రాశులపై టార్పాలిన్లు కప్పే లోపే వడగండ్లతో కూడిన వర్షం ముంచెత్తడంతో వడ్లు తడిసిపోయాయి. మొక్కజొన్న కంకులు కూడా వర్షపు నీటిలో నానిపోవడంతో నాణ్యత దెబ్బతిని, మొలకెత్తే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గంటల తరబడి కురిసిన వడగండ్ల ధాటికి వరి వెన్నులు విరిగి గింజలు రాలిపోగా, అరటి, మామిడి తోటలు కూడా తీవ్రంగా ధ్వంసమయ్యాయి.

**ప్రభుత్వం ఆదుకోవాలి..**

**ఎకరాకు రూ. 30 వేలు చెల్లించాలి**

పంట నష్టంపై సమాచారం అందుకున్న మండల వ్యవసాయ అధికారి శ్వేత ఆదివారం ప్రభావిత గ్రామాల్లో పర్యటించారు. మండల వ్యాప్తంగా సుమారు 2,577 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు, బాధిత రైతులు మాట్లాడుతూ.. అప్పులు చేసి సాగు చేసిన పంటలు కళ్ల ముందే నాశనమవ్వడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రాతిపదికన సర్వే నిర్వహించాలని, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30 వేల పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కళ్లాల్లో తడిసిన ధాన్యాన్ని నిబంధనలతో సంబంధం లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని కోరారు.

ళ్ల వర్షానికి వడ్ల గింజలు నెల రాలడంతో గడ్డిగానే మిగిలిన వరి పంట



ళ్ల వర్షానికి వరి పంట పొలంలో వడ్లు నెల రాలిపోయిన దృశ్యం



# బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా యాద్గర్పూర్‌లో విగ్రహావిష్కరణ

- పోచారం సురేందర్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా కార్యక్రమం

**కోటగిరి, ఏప్రిల్ 5 (డిడి9 వార్త):**



నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల పరిధిలోని యాద్గర్పూర్ గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పోచారం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి కోసం, ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఆయన అహర్నిశలు శ్రమించిన మహనీయుడు అని కొనియాడారు. కేంద్ర మంత్రిగా అనేక కీలక పదవులు నిర్వహిస్తూ దేశానికి విశేష సేవలు అందించారని, భారత ఉప ప్రధానిగా పనిచేసి దేశ రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు.బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ టీచర్ నాగయ్య విగ్రహ దాతగా నిలిచినందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సూర్యకాంత్, గ్రామ సర్పంచ్ ఎస్కే గౌస్, ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ అధ్యక్షుడు సాయిలు, ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు అనిల్ కుల్కర్ణి, మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్, ఎత్తుండ క్యాంప్ అర్జున్, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా యాద్గర్పూర్‌లో విగ్రహావిష్కరణ

- పోచారం సురేందర్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా కార్యక్రమం

కోటగిరి, ఏప్రిల్ 5 (డిడి9 వార్త):

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల పరిధిలోని యాద్గర్పూర్ గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పోచారం సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధి కోసం, ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఆయన అహర్నిశలు శ్రమించిన మహనీయుడు అని కొనియాడారు. కేంద్ర మంత్రిగా అనేక కీలక పదవులు నిర్వహిస్తూ దేశానికి విశేష సేవలు అందించారని, భారత ఉప ప్రధానిగా పనిచేసి దేశ రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు.బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ టీచర్ నాగయ్య విగ్రహ దాతగా నిలిచినందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సూర్యకాంత్, గ్రామ సర్పంచ్ ఎస్కే గౌస్, ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామ అధ్యక్షుడు సాయిలు, ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు అనిల్ కుల్కర్ణి, మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్, ఎత్తుండ క్యాంప్ అర్జున్, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# 'విచిత్ర' ఫస్ట్ లుక్

## ఆవిష్కరించిన వి.ఎన్. ఆదిత్య

ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని హీరో ప్రభాస్ నటిస్తున్న 'స్పిరిట్' చిత్రానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'స్పిరిట్' సినిమా షూటింగ్ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే ఈ చిత్రానికి తాను రెండు పాటలు రాసినట్లు, మరో పాటకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సినిమా ఆల్బమ్ గురించి మాట్లాడుతూ, ప్రేక్షకులు ఒక మంచి క్లాసిక్ టచ్ ఉన్న పాటలను వినబోతున్నారని అన్నారు. దీంతో ప్రభాస్ వంటి మాస్ హీరో సినిమాలో క్లాసిక్ ఆల్బమ్ ఎలా ఉంటుందనే ప్రశ్న ఎదురవగా, సినిమా మొత్తం క్లాసిక్ శైలిలో ఉండదని, అయితే పాటలు మాత్రం ప్రత్యేకమైన క్లాస్ టచ్‌తో కుదిరాయని అనంత శ్రీరామ్ స్పష్టం చేశారు.

అదే సమయంలో 'స్పిరిట్' సినిమాలో ప్రేక్షకులకు కావలసినంత యాక్షన్, ఉచకోత సన్నివేశాలు కూడా ఉంటాయని తెలిపారు. అనంత శ్రీరామ్ చేసిన వ్యాఖ్యల ప్రకారం, ఈ చిత్రంలోని పాటలు క్లాస్ టచ్‌లో ఉండగా, ప్రభాస్ పాత్ర మాత్రం పూర్తి స్థాయిలో మాస్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 'స్పిరిట్' చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో త్రిప్తి దిమ్రీ హీరోయిన్‌గా నటిస్తుండగా, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్నారు. టిసిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ బ్యానర్లపై భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, క్రిషన్ కుమార్, ప్రభాకర్ రెడ్డి వంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# వారణాసి.. చకచకా!

కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు రాజమౌళి కలయికలో రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'వారణాసి'. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్నారు. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా చిన్న విరామం తర్వాత కొత్త షెడ్యూల్ ప్రారంభించుకుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో సిద్ధం చేసిన ప్రత్యేక సెట్‌లో మహేశ్, ప్రియాంక, పృథ్వీరాజ్‌లపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించి ప్రియాంక ఓ సెల్ఫీ వీడియో నెట్టింట పంచుకుంది. అందులో తను సెట్‌కు వెళ్తూ కారులోనే ఫేస్ మాస్క్ వేసుకుని షూట్ కోసం సిద్ధమవుతున్నట్లు కనిపించింది. ఆమె ఈ సినిమాలో మందాకినిగా యాక్షన్ పాత్రలో అలరించనుంది. రుద్రగా.. శ్రీరాముడిగా మహేశ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. ఇది ప్రపంచంతో పాటు కాలాల్ని చుట్టేసే సాహసికుడి కథగా ముస్తాబవుతున్నట్లు తెలిసిందే. భారీ బడ్జెట్‌తో అంతర్జాతీయ సినిమాగా నిర్మితమవుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 7న థియేటర్లలోకి రానుంది.



# ఎంతో కష్టపడినా ఫలితం దక్కలేదు..

డీప్ ఫేక్ కారణంగా 15 ఏళ్ల వయసులో తనకొక చేదు సంఘటన ఎదురైందని నటి జాన్వీకపూర్ తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో తెలిపారు. అశ్లీల వెబ్‌సైట్‌లో తన మార్ఫింగ్ ఫొటో చూసి షాకైనట్లు చెప్పారు. "దీనిని డీప్ ఫేక్ అంటారో లేదో నాకు తెలియదు కానీ, 15 ఏళ్ల వయసులో నాకు అలాంటి ఘటనే ఎదురైంది. అశ్లీల వెబ్‌సైట్‌లో ఎవరో నా ఫొటోను అప్‌లోడ్ చేశారు. అప్పుడు నేను స్కూల్‌లో చదువుకుంటున్నా. ఓసారి అశ్లీల వెబ్‌సైట్‌లో నా ఫొటో చూసినట్లు తెలిసిన వారు చెప్పారు. ఆక్షణం నాకేం అర్థం కాలేదు. నేనెంతో బాధపడ్డా. సోషల్‌మీడియాలో నైతికత లేదని అర్థమైంది. ఇలాంటి మూల్యం చెల్లించుకోక తప్పదని భావించా" అని జాన్వీకపూర్ అన్నారు.

"డీప్ ఫేక్ కారణంగా ఇప్పటికీ సమస్యలు ఎదుర్కొంటున్నా. దీనివల్ల నాకు ప్రశాంతత లేకుండా పోయింది. కొన్నిసార్లు అధికారిక న్యూస్ పేజీలు కూడా నా ఏఐ ఇమేజ్‌లను ఒరిజినల్ అనుకుని వాడేస్తుంటాయి. ఆ ఫొటోలు చూసి షాకవుతుంటా. ఆయా ఫొటోలు నేనే అధికారికంగా షేర్ చేసినట్లు ప్రచారం జరుగుతుంటుంది. దీనివల్ల వర్క్ లైఫ్‌లో సమస్యలు కూడా వస్తుంటాయి. ఈ డీప్‌ఫేక్ వల్ల పడుతున్న బాధను బయటకు వచ్చి చెప్పాలని ఉంటుంది. కాకపోతే నాకంత వాయిస్ లేదని అనిపిస్తుంటుంది" అని ఆమె వివరించారు. సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఆమె 'పెద్ది' కోసం వర్క్ చేస్తున్నారు.



# ఉస్తాద్ భగత్ సింగ్.. క్లోజింగ్ కలెక్షన్స్.. ఓవరాల్ నష్టం ఎంత?

ఓజీ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత.. పవర్ స్టార్ అభిమానులు, ట్రేడ్ వర్గాలు నష్టాల గురించి మాట్లాడుకునేలా చేసిన సినిమా ఉస్తాద్ భగత్ సింగ్. గబ్బర్ సింగ్ కాంబినేషన్‌ను రిపీట్ చేస్తూ.. భారీ అంచనాల మధ్య వచ్చిన హరీష్ శంకర్ తెరకెక్కించిన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆడియెన్స్‌ను మెప్పించలేకపోయింది. దీంతో పవన్ ఫ్లాప్ లిస్ట్‌లోకి వెళ్లిపోయింది ఉస్తాద్. మార్చి 19న ఉగాది సందర్భంగా రిలీజ్ అయిన ఈ సినిమా.. దాదాపు 140 కోట్ల షేర్, 250 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ బ్రేక్ ఈవెన్ టార్గెట్‌గా థియేటర్లలో రిలీజ్ అయింది. కానీ, కనీసం వంద కోట్ల గ్రాస్ కూడా కలెక్ట్ చేయలేకపోయింది.


ఇప్పటి వరకు ఇండియాలో 71 కోట్ల రూపాయల నెట్.. 83 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ రాబట్టినట్లు ట్రేడ్ వర్గాలు లెక్కలు వేశాయి. మొత్తంగా ఓవర్సీస్ కలెక్షన్స్ కలిపి వరల్డ్ వైడ్‌గా 95 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు రాబట్టింది. దీంతో.. విడుదలైన అన్ని ఏరియాల్లోను దాదాపుగా నష్టాలు మిగిల్చింది ఉస్తాద్. ఇప్పుడు ఈ సినిమా థియేట్రికల్ రన్ దాదాపుగా ముగిసినట్టే. ఓవరాల్‌గా చూసుకుంటే.. ఉస్తాద్ భగత్ సింగ్ బ్రేక్ ఈవెన్ టార్గెట్‌లో సగం కూడా రికవరీ చేయలేకపోయింది. దీంతో.. ఈ మూవీ నిర్మాతలకు దాదాపు 70 నుంచి 80 కోట్ల వరకు నష్టాలను మిగిల్చే ఛాన్స్ ఉన్నట్టుగా చెబుతున్నారు. అయితే ఓటిటి రైట్స్, శాటిలైట్ రైట్స్, ఆడియో రైట్స్, డబ్బింగ్ రైట్స్ ద్వారా మేకర్స్ కొంత మేరకు సేఫ్ జోన్‌లోకి వచ్చి ఉండొచ్చని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఏదేమైనా.. పవన్ కళ్యాణ్ కెరీర్‌లో మరో బిగ్గెస్ట్ డిజాస్టర్‌గా నిలిచింది ఉస్తాద్ భగత్ సింగ్.




# వేణు ఉడుగుల సమర్పణలో 'సైన్మా స్టూడియోస్' ప్రొడక్షన్ నంబర్ 1 ప్రారంభం

ప్రముఖ న్యాయవాది, నిర్మాత డాక్టర్ నాగేశ్వరరావు పూజారి జన్మదినాన్ని పురస్కరించుకుని, ఆయన సొంత బ్యానర్ 'సైన్మా స్టూడియోస్'పై తొలి నిర్మాణాన్ని అధికారికంగా ప్రకటించారు. వైవిధ్యభరిత చిత్రాల దర్శకుడు వేణు ఉడుగుల సమర్పణలో రూపొందుతున్న ఈ చిత్రానికి పి.వి.ఎన్. కార్తికేయ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ఒక వినూత్నమైన పోస్టర్‌తో పాటు మోషన్ పోస్టర్‌ను విడుదల చేసి డాక్టర్ పూజారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసింది.

విడుదలైన పోస్టర్‌లో ఒక అమ్మాయి కన్ను, అందులో ఇద్దరు సోదరులు సైకిల్ తొక్కుతున్న దృశ్యం ఆకట్టుకుంటోంది. "ప్రకృతి మనకు మొదటి స్నేహితుడిని తోబుట్టువు రూపంలో ప్రసాదించింది, కానీ ఆ బంధం మధ్య అహం అనే గోడలను మనమే నిర్మించుకున్నాం" అనే క్యాప్షన్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తోంది. తోబుట్టువుల మధ్య ఉండే అనుబంధం మరియు అహానికి సంబంధించిన ఈ వినూత్న కథాంశం త్వరలోనే చిత్రీకరణ జరుపుకోనుంది. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు మరియు ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని నిర్మాతలు తెలిపారు.










# మేఘాంశ్ శ్రీహరి 'ఆస్మాన్' ప్రారంభం

శ్రీ క్లీంకార సెల్యులాయిడ్స్ పతాకంపై మేఘాంశ్ శ్రీహరి కథానాయకుడిగా రూపొందుతున్న ప్రొడక్షన్ నంబర్ వన్ చిత్రం 'ఆస్మాన్' శనివారం హైదరాబాద్‌లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. కొండారు వెంకటేష్, శ్రీకాంత్ మన్నెం సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి రామ్ నందన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ వేడుకకు యువ హీరోలు సాయి దుర్గ తేజ్, సందీప్ కిషన్, విశ్వక్ సేన్, నిహారిక కొణిదెల, రోషన్ కనకాల తదితరులు ముఖ్య అతిథులుగా విచ్చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ముహూర్తపు సన్నివేశానికి సాయి దుర్గ తేజ్ క్లాప్ కొట్టగా, సందీప్ కిషన్ స్విచ్ ఆన్ చేశారు.

ఈ సందర్భంగా హీరో మేఘాంశ్ శ్రీహరి మాట్లాడుతూ, రామ్ నందన్ చెప్పిన అద్భుతమైన కథతో తాము బ్లాక్ బస్టర్ కొట్టబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు రామ్ నందన్ మాట్లాడుతూ, ఇది ఒక సరికొత్త 'సీట్ ఎడ్జ్ థ్రిల్లర్' అని, మూడు షెడ్యూల్స్‌లో చిత్రీకరణ పూర్తి చేస్తామని వెల్లడించారు. నిర్మాతలు వెంకటేష్, శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఏడాది క్రితమే ఈ కథను ఓకే చేశామని, మేఘాంశ్ ఈ పాత్రకు సరిగ్గా సరిపోతారని తెలిపారు. మే నెల నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుపుతామని వారు పేర్కొన్నారు.

# వైభవంగా "ది సింక్రోనీ" చిత్రకళా ప్రదర్శన

నగరంలోని కళాకారుల సృజనాత్మకతకు వేదికగా "ది సింక్రోనీ" చిత్రకళా ప్రదర్శన శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ప్రముఖ నటులు, పారిశ్రామికవేత్త మరియు త్వరలో 'పద్మశ్రీ' పురస్కారాన్ని అందుకోనున్న శ్రీ మాగంటి మురళీమోహన్ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ ప్రదర్శనను ప్రారంభించారు. కళాకారిణులు శ్రీమతి శకుంతల బులుసు మరియు శ్రీమతి మల్లిక బులుసు సంయుక్తంగా రూపొందించిన విశిష్ట చిత్రరాజాలను ఆయన ఈ వేడుకలో ఆవిష్కరించారు. గ్యాలరీలోని చిత్రాలను సందర్శించిన మురళీమోహన్ గారు, కళాకారిణుల ప్రతిభను మరియు చిత్రాలలోని సాంకేతిక నైపుణ్యాన్ని మనసారా అభినందించారు.

ముఖ్యంగా "అబ్ మై నాచూ బహుత్ గోపాల్", "సంభవామి యుగే యుగే" వంటి కళాఖండాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శన కళా ప్రేమికులకు ఒక అద్భుత అనుభూతిని అందించడమే కాకుండా, కళాకారుల అంతర్మథనాన్ని ప్రతిబింబించేలా ఉంది. ప్రదర్శన ప్రారంభమైన తొలిరోజే కళాభిమానుల నుండి విశేష స్పందన లభించింది. పలువురు కళా ప్రేమికులు అక్కడికక్కడే చిత్రాలను కొనుగోలు చేయడం ఈ ప్రదర్శన యొక్క విజయానికి నిదర్శనంగా నిలిచింది. నగరంలోని ప్రముఖ చిత్రకారులు, విమర్శకులు ఈ కార్యక్రమంలో పాల్గొని చిత్రరాజాలను తిలకించారు.

